PRGI Reg No -“APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...




ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 30, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 21 - మార్చి - 2026 , వెల రూ.5/-

# 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

## మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

- ★ ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల
- ★ మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తాం
- ★ 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దాం
- ★ 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాల ప్రదానం



అమరావతి: ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన మిగతా.. 2లో



## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

- అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటాం
- శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు
- ప్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు
- గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉద్ధృతం



- ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు
- ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి

## రూ. 3,24,234 కోట్లతో తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు



- మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
- ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు
- తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు
- రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మిగతా.. 2లో

## అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత



- పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి
- ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు
- యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు

## చట్టాన్ని పక్కనపెట్టారా?.. అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!



- దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం

## ఇది నిరుద్యోగులను వంచించడమే.. చంద్రబాబుది పచ్చి మోసం




- ఏపీ జాబ్ క్యాలెండర్‌పై షర్మిల ఫైర్
- “కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు“ కూటమి ప్రభుత్వ తీరు ఉంది
- ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య “ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు“ అన్నట్లుగా ఉంది
- రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగతా.. 2లో

## శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ పురస్కారం

- విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం
- లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటన
- భారత్, దక్షిణాసియాలో ‘రెండో’ ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం’గా, ‘మూడో’ ఉత్తమ విమానాశ్రయం’గా నిలిచింది.




హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ) మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. ప్రఖ్యాత స్కైట్రాక్స్ సంస్థ నుంచి ‘బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా & సౌత్ ఏషియా 2026‘ (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) మిగతా.. 2లో

## కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు

- నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం
- ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్
- రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల
- ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ



అమరావతి: ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన మిగతా.. 2లో



## ఏపీకి వర్ష సూచన.. దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

- పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది
- వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి
- దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయి
- ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయి

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

## తెలంగాణ బడ్జెట్ పార్ట్ - 3

- ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు
- సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్
- జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు
- 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు
- చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు



హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ ను తెలంగాణ డిప్యూటీ స్పీకర్, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం మిగతా.. 2లో

# గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

- ఘర్షణలు ఇలాగే కొనసాగితే చమురు 180 డాలర్లకు: సౌదీ
- ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం
- యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది
- ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు




ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల్లో ఇంధన క్షేత్రాలు టార్గెట్ అవుతున్నాయి. హర్మూజ్ జలసంధి లో అంతరాయాలతో ఇప్పటికే నెలకొన్న చమురు భయాలకు ఈ దాడులు ఆజ్యం పోస్తున్నాయి. జలసంధిలో నౌకల రాకపోకలను మిగతా.. 2లో

## కువైట్‌లోని కీలక రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడి

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లోని కీలక చమురు సదుపాయాలపై ఇరాన్ దాడులు ఉధృతం చేసింది. కువైట్‌లో కీలకమైన మినా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి పాల్పడింది. ఇటీవల ఖతార్‌లోని రస్ లఫాన్ గ్యాస్ క్షేత్రం, సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురుక్షేత్రంపై ఇరాన్ దాడులు చేసింది. రంజాన్ పండుగ తరుణంలో ఈ దాడి జరిగింది. పశ్చిమాసియాలోని అతిపెద్ద ఆయిల్ రిఫైనరీల్లో ఈ మినా అల్ అహ్మదీ కూడా ఒకటి. డ్రోన్ దాడి నేపథ్యంలో రిఫైనరీలో భారీగా మంటలు చెలరేగాయి. అధికారులు వాటిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి నేపథ్యంలో ఎవరైనా గాయపడ్డారా, ఆస్తి నష్టం ఎంత అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ రిఫైనరీ నిత్యం 7,30,000 బ్యారెళ్ల చమురును శుద్ధి చేస్తుంది. మరోవైపు, దుబాయ్ నగరం పైకి ఇరాన్ భారీ స్థాయిలో డ్రోన్లు ప్రయోగించింది. దుబాయ్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకున్నాయి. ఈ క్రమంలో భారీ పేలుళ్లు వినిపించాయి. తమపైకి దూసుకొచ్చిన ఒక క్షిపణిని అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. క్షిపణి శకలాలు పడటంతో ఓ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.

### అమెరికాకు షాక్?.. ఇరాన్ దాడిలో
## దెబ్బతిన్న ఎఫ్-35 జెట్.. తీవ్ర ఉద్రిక్తత

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధ క్షేత్రంలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా తీవ్రస్థాయికి చేరాయి. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానంగా పేరుగాంచిన అమెరికా 'ఎఫ్-35 లైట్నింగ్ II' ఒకటి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుంది. ఇరాన్‌పై సైనిక ఆపరేషన్ ముగించుకుని తిరిగొస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ దళాలు జరిపిన కాల్పుల్లోనే విమానం దెబ్బతిన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పైలట్ ఆ విమానాన్ని పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఒకవేళ ఇది ఇరాన్ పనే అని తేలితే, ఫిబ్రవరిలో ఈ యుద్ధం మొదలైన తర్వాత అమెరికా యుద్ధ విమానాన్ని ఇరాన్ నేరుగా లక్ష్యం చేసుకోవడం ఇదే మొదటిసారి అవుతుంది. దాదాపు 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 800 కోట్లకు పైగా) విలువైన ఈ విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, పైలట్ క్షేమంగా ఉన్నారని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ సీఎన్ఎన్‌కు తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్టు ఆయన వెల్లడించారు. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 10 రీపర్ డ్రోన్లతో సహా 16 అమెరికా విమానాలు ధ్వంసమయ్యాయి. అమెరికా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది. పెంటగాన్‌లో మాట్లాడిన అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్.. "ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ" విజయవంతంగా సాగుతోందని, యుద్ధంలో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఇరాన్ మునుపెన్నడూ చూడని రీతిలో అతిపెద్ద వైమానిక దాడిని ఎదుర్కోబోతోందని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ తన ఎస్-400, 'బావర్-373' గగనతల రక్షణ వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన మోహరించింది. అమెరికా విమానాన్ని తామే దెబ్బతీశామంటూ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటోంది.

### చట్టాన్ని పక్కనపెట్టారా?..
## అమెరికా బంగారు నాణెంపై ట్రంప్ చిత్రం!

ఢిల్లీ: అమెరికా చరిత్రలో ఒక అపూర్వ నిర్ణయానికి రంగం సిద్ధమైంది. దేశ 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విడుదల చేయనున్న 24 క్యారెట్ల బంగారు నాణెంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రాన్ని ముద్రించనున్నారు. ఈ నాణెం తుది నమూనాకు ఫెడరల్ ఆర్ట్స్ కమిషన్ ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేసింది. ఈ కమిషన్‌లో ట్రంప్ ఎంపిక చేసిన మాగా (పీూ+ూ) మద్దతుదారులే ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా యూఎస్ ట్రెజరర్ బ్రాండన్ బీచ్ మాట్లాడుతూ.. "దేశ 250వ వార్షికోత్సవం సమీపిస్తున్న వేళ, మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ నాణేలను రూపొందిస్తున్నాం. దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖచిత్రం కంటే సరైనది మరొకటి ఉండదు" అని పేర్కొన్నారు. త్వరలోనే ఈ "ట్రంప్ నాణేల" ఉత్పత్తిని యూఎస్ మింట్ ప్రారంభించనుంది. అయితే, ఈ చర్య నిబంధనలను, సంప్రదాయాలను పక్కనపెట్టడానికి ట్రంప్ వర్గం చేసిన మరో ప్రయత్నమని అసోసియేటెడ్ ప్రెస్ తన కథనంలో పేర్కొంది. అమెరికా ఫెడరల్ చట్టం ప్రకారం, అధికారంలో ఉన్న లేదా జీవించి ఉన్న ఏ అధ్యక్షుడి చిత్రాన్ని కరెన్సీపై ముద్రించకూడదు. అయినప్పటికీ, ట్రెజరీ సెక్రటరీకి ప్రత్యేక బంగారు నాణేలను జారీ చేసే అధికారం ఉందని యూఎస్ మింట్ తెలిపింది. ఈ డిజైన్‌ను పలు నమూనాల నుంచి స్వయంగా ట్రంప్ ఎంపిక చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ నాణెం ముందు భాగంలో సూట్, టై ధరించి కఠినమైన ముఖ కవళికలతో ఉన్న ట్రంప్ చిత్రం ఉంటుంది. నాణెంపై "లిబర్టీ", "ఇన్ గాడ్ వి ట్రస్ట్" అనే అక్షరాలతో పాటు 1776-2026 సంవత్సరాలను ముద్రించారు. వెనుకవైపున అమెరికా జాతీయ పక్షి బాల్డ్ ఈగిల్ ఉంటుంది. నాణెం పరిమాణం ఇంకా ఖరారు కానప్పటికీ, ట్రంప్ పెద్ద వస్తువులను ఇష్టపడతారన్న ఉద్దేశంతో, సాధ్యమైనంత పెద్ద పరిమాణంలో దీనిని రూపొందించాలని కొందరు కమిషనర్లు సూచించారు. ఈ నాణేలను చాలా పరిమిత సంఖ్యలో ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఏపీకి వర్ష సూచన..
## దక్షిణ కోస్తాలో వడగళ్ల వాన హెచ్చరిక!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏపీ తీరం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. ముఖ్యంగా (మార్చి 20) దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వడగళ్ల వాన పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, కొన్ని సమయాల్లో గాలి వేగం గంటకు 60 కిలోమీటర్లకు చేరవచ్చని అప్రమత్తం చేసింది. ఇక ఉత్తర కోస్తాంధ్ర, యానాంలోనూ చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. ఈ ప్రాంతంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. ఉపరితల ఆవర్తనంతో పాటు గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి తమిళనాడు మీదుగా కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో మరో ద్రోణి విస్తరించి ఉండటం కూడా ఈ వర్షాలకు కారణంగా అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉష్ణోగ్రతల్లో మొదటి మూడు రోజులు పెద్దగా మార్పులు ఉండవని, ఆ తర్వాత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

## శాంతిభద్రతలకు భారీగా బడ్జెట్ కేటాయింపు..

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3,24,234 కోట్లతో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మల్లు భట్టి మాట్లాడుతూ... అంబేద్కర్ అడుగుజాడల్లోనే తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. వెనుకబడిన, పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. పారిశ్రామిక శిక్షణ పొందుతున్న యువతను ప్రోత్సహించేందుకు... ఐటీఐ, ఏటీసీల్లో చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ. 2 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. ఇకపై ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్టు వెల్లడించారు.

బడ్జెట్ వివరాలు:

శాంతి భద్రతలకు - రూ.11,907 కోట్లు, రోడ్లు భవనాల శాఖకు - రూ.6,416 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డుకు - రూ1,525 కోట్లు, హ్యామ్ రోడ్లకు - రూ.3,053 కోట్లు, గోదావరి పుష్కరాలకు - రూ.500 కోట్లు, పంచాయతీరాజ్ రోడ్లకు - రూ.2,062 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్‌కు - రూ.1,500 కోట్లు, గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్)కి - రూ.2,080 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు - రూ.5,500 కోట్లు, మహాలక్ష్మికి - రూ.4,305 కోట్లు, పర్యాటక శాఖకు - రూ.1,224 కోట్లు, రైతు భరోసాకు - రూ.18,000 కోట్లు, చేయూతకు - రూ.14,861 కోట్లు, పవర్ సబ్సిడీకి - రూ.14,000 కోట్లు, బియ్యం సబ్సిడీకి - రూ.3,000 కోట్లు, సన్న వడ్ల బోనస్‌కు - రూ.3,500 కోట్లు, పంటల బీమా పథకానికి - రూ.1,886 కోట్లు, కల్యాణలక్ష్మి / షాది ముబారక్ కు - రూ.3,683 కోట్లు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు - రూ.2,170 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి - రూ.4,000 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి - రూ.1,143 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి - రూ.5,800 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద ూ+ గ్యాస్ సబ్సిడీకి - రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు - రూ.600 కోట్లు, స్కాలర్‌షిప్‌లకు - రూ.4,343 కోట్లు, తప్పనిసరి కార్యాలయ ఖర్చులకు - రూ.2,323 కోట్లు, ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు - రూ.1,500 కోట్లు, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి - రూ.5,000 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు పథకానికి - రూ.4,000 కోట్లు, ఉస్మానియా యూనివర్సిటీకి - రూ.1000 కోట్లు.

### శంషాబాద్ విమానాశ్రయానికి
## అంతర్జాతీయ పురస్కారం

మొదటి పేజి తరువాయి

2026' (భారత్, దక్షిణాసియాలో ఉత్తమ విమానాశ్రయ సిబ్బంది) అవార్డును గెలుచుకుంది. ఈ విమానాశ్రయానికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం ఇది ఐదోసారి కావడం విశేషం. లండన్‌లో జరిగిన ప్యాసింజర్ టెర్మినల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఈ అవార్డును అధికారికంగా ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రయాణికుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా విమానాశ్రయ సిబ్బంది స్నేహపూర్వక వైఖరి, సేవల నాణ్యతను అంచనా వేసి స్కైట్రాక్స్ ఈ పురస్కారాలను అందిస్తుంది. చెక్-ఇన్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, బోర్డింగ్ వంటి అన్ని విభాగాల్లో సిబ్బంది పనితీరును దీనికోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ అవార్డుతో పాటు శంషాబాద్ విమానాశ్రయం మరికొన్ని ఘనతలను కూడా సాధించింది. భారత్, దక్షిణాసియాలో 'రెండో ఉత్తమ ప్రాంతీయ విమానాశ్రయం'గా, 'మూడో ఉత్తమ విమానాశ్రయం'గా నిలిచింది.

# ఆరు గ్యారెంటీలకు రూ.50,713 కోట్లు..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మల్లు భట్టి తెలిపారు.

బడ్జెట్ వివరాలు:

ఆరు గ్యారెంటీలకు రూ. 50,713 కోట్లు, సంక్షేమం, అభివృద్ధికి రూ. 1,45,592 కోట్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల కవరేజ్, జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, 2026-27 ఏడాది పాలిటెక్నిక్ కాలేజీల్లో కొత్తగా 15 కోర్సులు, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ. 400 కోట్లు , దివ్యాంగ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ, వెల్ఫేర్ స్కూల్స్‌లో వసతుల కల్పనకు రూ. 100 కోట్లు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడేషన్, విద్యాశాఖ పరిధిలోకి స్కిల్ యూనివర్సిటీ, విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాల కోసం కొత్తగా సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ కార్యక్రమం, భూ భారతి చట్టం - 2025 అమలు, ఏఐ ఆధారిత 'భూ మిత్ర' చాట్‌బాట్ ప్రవేశపెట్టడం, డ్వాక్రా మహిళలకు రూ. 2,500 కోట్ల వడ్డీ లేని రుణాలు , ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పెట్టే వారి రుణ వడ్డీ కోసం రూ.350 కోట్లు, ఆలయాల అభివృద్ధికి రూ. 440 కోట్లు, హెచ్ఎండీఏ అభివృద్ధికి రూ. 500 కోట్లు, మిషన్ భగీరథ అర్బన్ కు రూ. 500 కోట్లు, క్యూర్ ఏరియా అభివృద్ధికి రూ. 2,654 కోట్లు, పెట్రోల్, డీజిల్ ఆటోలు ప్రభుత్వ ఖర్చుతో ఈవీలుగా మార్పు, కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం, షెడ్యూల్ తెగలకు 100 శాతం సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తాం

మొదటి పేజి తరువాయి

20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

మన సంస్కృతికి విదేశాల్లో తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10% మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20% మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65% మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

వినియోగదారులకు న్యాయం అందించడంలో అగ్రస్థానం

వినియోగదారులకు న్యాయం అందించడంలో జాతీయస్థాయిలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందని ఒక నివేదిక వెల్లడించింది. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.

జాబ్ ఫస్ట్ కూటమి ప్రభుత్వ విధానం

జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. "శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను" అని అందులో పేర్కొన్నారు.

## రూ. 3,24,234 కోట్లతో
## తెలంగాణ 2026-27 వార్షిక బడ్జెట్...

హైదరాబాద్: 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రూ. 3,24,234 కోట్లతో బడ్జెట్ ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని చెప్పారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 2.7 శాతం ఎక్కువని వెల్లడించారు. రాష్ట్ర తలసరి ఆదాయం 1.9 రెట్లు పెరిగిందని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

బడ్జెట్ వివరాలు:

మొత్తం బడ్జెట్ - రూ.3,24,234 కోట్లు, రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు, ద్రవ్యలోటు - రూ.58,458 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు, రైతు సంక్షేమం - రూ.23,179 కోట్లు, ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు, బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు, విద్యుత్ - రూ.21,285 కోట్లు, విద్యా శాఖ - రూ.26,674 కోట్లు, సివిల్ సప్లయ్ - రూ.7,366 కోట్లు, పరిశ్రమలు - రూ.3,490 కోట్లు, చేనేత - రూ.258 కోట్లు, పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు, రవాణా శాఖ - రూ.12,759 కోట్లు, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు, వైద్యం - రూ.13,679 కోట్లు, కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు, రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు, గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు, ఐటీ రంగం - రూ.875 కోట్లు, న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు.

# గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

మొదటి పేజి తరువాయి




జలసంధిలో నౌకల రాకపోకలను ఏప్రిల్ తర్వాత కూడా ఇలానే అడ్డుకుంటే.. చమురు ధర ఒక బ్యారెల్ 180 డాలర్ల వరకు పెరగొచ్చని సౌదీ అరేబియా అంచనా వేస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 28న ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. యుద్ధానికి ముందు బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉంది. తాజాగా ఒక దశలో అది 119 డాలర్లకు చేరుకుంది . ఈ పరిణామాలపై సౌదీ విదేశీ వ్యవహారాల నిపుణుడు ఉమర్ కరీం మాట్లాడుతూ.."ఎర్ర సముద్రంలోని టెర్మినళ్లపై దాడి జరిగితే.. రవాణాకు అడ్డంకి ఏర్పడితే.. ముడిచమురు ధర 150 డాలర్లకు పెరగడం అసాధ్యమేమీ కాకపోవచ్చు" అని పేర్కొన్నారు.

ఇరాన్ ఇక యురేనియం శుద్ధి చేయలేదు: నెతన్యాహు

హర్మూజ్ ఎఫెక్ట్‌తో గల్ఫ్ దేశాలు కొత్త మార్గాలపై దృష్టిపెడుతోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సౌదీ అరేబియా ఎర్ర సముద్రం మీదుగా చమురు ఎగుమతులను పెంచింది. అక్కడి యాన్బు పోర్టు సమీపంలోని అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హర్మూజ్ అంతరాయాలు కొనసాగుతుండగా.. ఎర్రసముద్రం టెర్మినళ్ల పైనా దాడులు కొనసాగితే సంక్షోభం మరింత ముదరొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గ్యాస్ ధరలపై భారీ ఎఫెక్ట్..

ఖతార్‌లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రం రస్ లఫాన్‌పై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీని మరమ్మతులకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని పారిస్‌లోని గ్లోబల్ ఎనర్జీ పాలసీ కేంద్ర పరిశోధకురాలు అన్నె సోఫీ అంచనా వేశారు. "నష్ట ప్రభావం ఏ స్థాయిలో ఉందో ఇంకా మనకు తెలియదు. కానీ ఇతర ఎల్ఎన్‌జీ కేంద్రాల్లో గతంలో జరిగిన ఘటనలను బట్టి చూస్తే.. దానిని సాధారణస్థితికి తీసుకురావడానికి నెలల సమయం పట్టొచ్చు. దీంతో గ్యాస్ ధరలపై ప్రభావం భారీగా ఉండొచ్చు" అని పేర్కొన్నారు

## కూటమి ప్రభుత్వం
## రాష్ట్ర యువతకు తీపి కబురు

మొదటి పేజి తరువాయి

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు. గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు. ఇటీవల ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని తెలిపారు. తాజా ప్రకటన నేపథ్యంలో ఉద్యోగార్థులు ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఇది నిరుద్యోగులను వంచించడమే..
## చంద్రబాబుది పచ్చి మోసం

అమరావతి: ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

## జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి అన్యాయం చేశాడు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న ఆస్తుల వివాదం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై వారి తల్లి వైఎస్ విజయమ్మ స్వయంగా స్పందించారు. కుటుంబ ఆస్తుల పంపకాలపై పూర్తి స్పష్టతనిస్తూ ఆమె ఓ అడ్వొకేట్ నోటరీ విడుదల చేశారు. ఆ నోటరీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లేఖలో ఆమె తన కుమారుడు జగన్ తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. "2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగ లేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశం. ఇది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్ళందరికీ తెలిసిన వాస్తవమిది. ఎంవోయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవే. అందుకే జగన్ ఎంవోయూ రాశాడు (నిజానికి తనకు తక్కువే రాశాడు. సరస్వతి సిమెంట్ తో సహా ఎంవోయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదే. ఇచ్చాను అని చెప్తున్న డబ్బు షర్మిల వాటాకు ఇచ్చిన డివిడెండ్ మాత్రమే). ఆస్తులు విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశాడు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తన తల్లిగా ఆశిస్తున్నాను. ఆస్తుల పంపకం జరగలేదు. షర్మిలకు ఇచ్చినటువంటి ఆస్తుల లాంటివే వైఎస్సార్ గారు జగన్ కు కూడా ఇచ్చారు. అది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు. గోబెల్స్ ప్రచారం చేయడానికి మీరు ఎవరు? మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం. అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్సార్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నా. దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే" అంటూ విజయమ్మ తన నోటరీలో పేర్కొన్నారు.

## వాడీవేడిగా తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించగానే.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఊహించని రీతిలో నిరసన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ప్రజల 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందని అంటూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ చెవుల్లో రంగు రంగుల పువ్వులు పెట్టుకుని సభలోకి వచ్చారు. బడ్జెట్ ప్రసంగం మొదలవ్వగానే బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయి? నిరుద్యోగ భృతి ఎక్కడ? రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. భట్టి విక్రమార్క ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నేతలు, అనంతరం నిరసనగా సభ నుండి వాకౌట్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ గేట్ వద్ద బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. "పెళ్లి చేసుకునే ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇది పేద మహిళలను వంచించడమే" అని ధ్వజమెత్తారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందని, యువతను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో రైతులు, మహిళలు, నిరుద్యోగులకు కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని, ఇది కేవలం అంకెల గారడీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు.

### చంద్రబాబు పంచాంగ శ్రవణం
## సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న పాలనలో రైతులు, పేదలు ఎలా సంతోషంగా ఉన్నారో ప్రజలందరికీ తెలుసని ఆమె గుర్తు చేశారు. నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచారని, రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీరుపై కూడా రోజా విమర్శలు గుప్పించారు. టీటీడీ ఛైర్మన్ పదవి నాకు అన్నం పెడుతుందా, నాకు హైదరాబాద్‌లో చాలా వ్యాపారాలు ఉన్నాయి అని బీఆర్ నాయుడు అన్నారని ఆమె మండిపడ్డారు. "అర్హత లేని వారికి పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి. అలాంటి వ్యక్తులను తరిమి తరిమి కొట్టాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు..
## బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, అభాగ్యులకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 'చేయూత' పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ తీపి కబురు అందించారు. ఈ నిర్ణయంతో, చాలా కాలంగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు పెద్ద ఊరట లభించినట్లయింది. తమ ప్రభుత్వం సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బడ్జెట్ కేవలం అంకెల గారడీ కాదని, క్షేత్రస్థాయిలో ప్రతి పేదవాడికి ప్రయోజనం చేకూరాలన్నదే తమ లక్ష్యమని ఆయన వివరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ ప్రభుత్వ తపన అని, ఈ అదనపు పింఛన్ల మంజూరుతో లక్షలాది కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త పింఛన్ల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు లేకుండా బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఇప్పటికే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ, వార్డు స్థాయిల్లో అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శకంగా ఈ సామాజిక భద్రతా పింఛన్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పింఛన్ లబ్ధిదారులకు అదనంగా ఈ రెండు లక్షల మంది చేరనున్నారు. ఈ చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో పాటు వివిధ చేతివృత్తుల వారు ఆర్థిక భరోసా పొందనున్నారు. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, అర్హులైన అందరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# నంద్యాల మీదుగా బెంగళూరు, కలకత్తాకు వారంతపు రెగ్యులర్ ట్రైన్

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: ఒక సంవత్సరం నుంచి స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా నడుస్తున్న రైలు నెంబర్ 02683/02684 సంత్రగాచి- ఎల్హాంక-సంత్రగాచి కి నడుస్తున్న వారంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు ట్రైన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి దక్షిణ మధ్య రైల్వే శాఖ 02- ఏప్రిల్ 2026 నుండి రెగ్యులర్ వారంతపు ఎక్స్ ప్రెస్ గా రైలు నెంబర్ 18063 ఉంటుందని రైల్వే అధికారులు సూచించారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం తెలిపారు. ఈ రైలు ప్రతి గురువారం సంత్రగాచి(కలకత్తా)నుండి బయలుదేరి దువ్వాడ, విజయవాడ మీదుగా నంద్యాలకు మరుసటి రోజు శుక్రవారం మధ్యాహ్నం 3:15 గంటలకు చేరి, ఎల్హాంక(బెంగళూరు) వైపు బయలుదేరుతుందని, . 18064 రైలు నెంబర్ ఎల్హాంక లో ప్రతి శనివారం ఉదయం 4:50 నిమిషాలకు బయలుదేరి అనంతపురం, డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 1:00 గంటలకు చేరుకొని విజయవాడ, దువ్వాడ మీదుగా సంత్రగాచికి మరుసటి రోజు సాయంత్రం ఆదివారం 5 గంటలకు చేరుకుంటుందన్నారు. .ఈ రైలు మొత్తం ఏ.సీ బోగీలతో నడుస్తుందని, స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా ఉన్నప్పుడు ధర అధికంగా ఉండేది ఇప్పుడు రెగ్యులర్ రైలు కావడంతో 30 శాతం ధర తక్కువగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల మీదుగా కలకత్తా, బెంగళూరుకు వెళ్లే నంద్యాల పార్లమెంట్ రైలు ప్రయాణికులు, నంద్యాల జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# మాదిగ విద్యార్థుల విద్యాభివృద్ధి సహాయ సంఘం స్కాలర్షిప్స్ పంపిణీ




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్)విస్సన్నపేట మండల సేయింట్ తెరీసా పాఠశాల వేదికగా కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థుల విద్యభివృద్ధి సేవ సంఘం తరపున ప్రతిభావంతులైన మాదిగ విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేయటం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తూ విద్య యొక్క ఆవశ్యకత దాని ఫలితాల సాధన కోసం కొందరు వ్యక్తులు కలిసి ఒక శక్తిగా సేవా సంఘం ఏర్పాటు చేసి మాదిగ జాతి విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి ఆర్థిక పురోభివృద్ధికి సోపానాలు వేసుకోవాలని ఆ నాడు అంబేత్కర్ కన్న కలలను సాధికారం చేసుకోవానే ఉద్దేశంతో మాదిగ పెద్దలు ఏర్పాటు చేసిన గొప్ప ఆలోచన ముందు తరాలకు నాంది కావాలని ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల రూపాయలను స్వచందంగా సేకరించి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించటం జరుగుతుంది ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఇంకో అడుగు ముందుకు వేసి 7 మండలాలలోని మాదిగ జాతి బిడ్డలకు స్కాలర్షిప్స్ అందిచటం హర్షనీయం ప్రస్తుత పరిస్థితులలో సమాజం స్వార్థంతో వ్యవహారిస్తున్న వ్యక్తులను చూస్తూనే ఉన్నాము అలాంటి సందర్భలకు స్వస్తి పలుకుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించటం ఆశామాషి వ్యవహారం కాదు ఇలాంటి వ్యక్తులు ముందు తరాలకు దిక్సూచిగా మాదిగ విద్యార్థుల విద్యాభివృద్ధి సేవాసంఘం నిర్వహిస్తున్న సభ్యుల ఉన్నత ఆశయాలు ప్రశంసనీయం ఈ కార్యక్రమానికి మాదిగ జాతిలో ఉన్నత స్థాయిని అలాగే చదువు ద్వారా ఆర్థిక స్వలంబన సాధించి ముందు వరుసలోకి వచ్చిన కుటుంబాల వారు స్వచందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తూ వ్యవహరించటం గొప్ప విషయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ మాజీ మంత్రి వర్యులు సామ్యూయల్ జోహార్ మాట్లాడుతూ మాదిగ కుటుంబాలలో పేద విద్యార్థిని,విద్యార్థుల విద్యాభివృద్ధి సహాయ సంఘం 11వ వార్షికోత్సవం సందర్భంగా సెంట్ తెరిసా పాఠశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఆహ్వానిచటం సంతోషకరం అని తెలియచేస్తూ 600 మంది ఎస్సీ మాదిగ పేద విద్యార్థులకు విద్య ప్రోత్సాహక బహుమతి 10 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందనీ సమాజంలో అట్టడుగు వర్గాలను పైకి తీసుకురావడం కోసం ప్రత్యేకంగా పేద మాదిగ విద్యార్థుల కోసం విద్యాభివృద్ధికి కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని తమకున్న దాంట్లో కొంత తీసి ఈ ప్రాంతంలో ఉన్న మాదిగ జాతి సమాజం కోసం ఖర్చు పెట్టడం అనేది ప్రత్యేకముగా అభినందనీయం అన్నారు ఈ రాష్ట్రంలో ఈ సమాజానికి ఏదైతే అవసరమో అలాంటి అవసరాన్ని తీర్చే వ్యక్తులు ఈ సమాజానికి ఎంతో అవసరమన్నారు పేద విద్యార్థుల కోసం కార్యక్రమాన్ని చేయటం ఈ కార్యక్రమం ఇక్కడితో ఆగకుండా రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల వారికి ఈ ఫలాలు అందించాలని కోరుకుంటున్నా అన్నారు మాదిగ పేద విద్యార్థుల కమిటీ సంఘం నల్లంటి సూరి రాజు, ప్రత్తిపాటి ధనరాజు,అప్పికట్ల కుమార్, విస్సన్నపేట ఎంపీపీ గద్దల మల్లయ్య తదితరుల ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమ అతిధులు విస్సన్నపేట చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు సుపరిచితులు ఎందరికో తమ వైద్య ద్వారా ప్రాణ బిక్ష అందించిన వ్యక్తి డాక్టర్ విజయ్ అలాగే విస్సన్నపేట మండల ప్రధమ మేజిస్ట్రేట్ తహసిల్దార్ శ్రీమతి లక్ష్మీ కళ్యాణి తదితర మాదిగ జాతి ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సామ్యూల్ జోహార్ కి సంఘటితంగా పట్టు సాలువతో ఘన సన్మానం నిర్వహించటం జరిగింది అనంతరం కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ విద్యార్థులకు తల్లిదండ్రులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించగా సుమారు 2 వేల మంది పై చిలుకు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**




ఏలూరు, నేటి శుభోదయ ::: అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నే భవనంలో అకాల వర్షాల పంట నష్టాలపై ఆయన మాట్లాడారు. నిన్న, మొన్న కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు జిల్లాలో మొక్కజొన్న, మినుము, పొగాకు, మిర్చి, అరటి, మామిడి తదితర పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. పంటలకు పూర్తి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో పంటలు దెబ్బ తినడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముదినేపల్లి, నూజివీడు, చాట్రాయి, కుకునూరు, వేలేరుపాడు తదితర మండలాల్లో పంటలకు నష్టం వచ్చిందని చెప్పారు. పంట నష్టాలను వెంటనే అంచనా వేయాలని కోరారు. పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా నష్టపరిహారాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకం వర్తింపజేయాలని కోరారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు అన్ని విధాల ఆదుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు లోకేష్

**డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు**



జంగారెడ్డిగూడెం మార్చి 20 ( నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్):యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం నిన్న తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం చాలా సంతోషదాయకమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు ఈసందర్భంగా నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతూ జంగారెడ్డిగూడెంలో మీడియాతో మాట్లాడారు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం గత సంవత్సరం మెగా డిఎస్సి పోలీసు నియామకాలు చేపట్టడం ఈ సంవత్సరం ఉపాధ్యాయ పోలీసు గ్రూప్ 1 పోస్టులతో పాటు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీ అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు కొందరు ప్రతిపక్ష నేతలు జాబ్ లెస్ క్యాలెండర్ అని ఎగతాళి చేస్తూ విమర్శలు చేస్తున్నారు వారికి ఒకటే ప్రశ్న గత ఐదు ఏళ్ళు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా ఖాళీగా ఉన్న రెండు లక్షల ముప్పై రెండు వేల ఉద్యోగాలను భర్తీ చేస్తా అని చెప్పిన జగన్ ఎన్ని క్యాలెండర్ లను విడుదల చేశారు ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేశారో చెప్పాలని మీకు మీరే ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే భవిష్యత్తులో కనీసం ఆ పదకొండు స్థానాలు కూడా రావని అన్నారు మరొకమారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు అని అన్నారు

# వెలుగుడు మండలం లో ఉగాది సంబరాలు



నేటి శుభోదయ : వెలుగోడు నంద్యాల జిల్లా ప్రతినిది నాగేంద్ర వెలుగోడు మండలం లో ఉగాది సంబరాలు అంబరాంటాయి.పండుగ సందర్భంగా మనిషి బండి లాగూ పోటీలు నిరవహించారు.ఇందులో భాగంగా గెలుపొందినవారికి మొదటి బహుమతి 4000 రూపాయలు రెండవ బహుమతి 3000 రూపాయలు మూడవ బహుమతి 2000రూపాయలు నాలుగవ బహుమతి 1000 రూపాయలుగ ఇచ్చారు.మొదటి బహుమతి గెలుచుకున్నా వ్యక్తి అలీ షేర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మతాలకు అతీతంగా నిర్వహించడం చాలా గొప్పతనం అని నిర్వాహకులైన తెలుగు శ్రీనివాసులు తురుపునాటి కృష్ణుడు శ్రీనివాసులు కౌలయ్య గారి రాముడి కీ కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమం లో భాగంగా అన్ని మతాల కులస్థులు మరియు సంఘము పెద్దలు కౌలయ్య గారి రాముడు , శ్రీనివాసులు, తెలుగు చిన్న రమణ ఎక్స ఎంపీటీసీ,తెలుగు మద్దయ్య, తెలుగు లింగేష్, ఎ. శ్రీనివాసులు, నాగేంద్ర, తెలుగు గోవిందు, తెలుగు చిన్న బుడ్డన,తదితరులు పాల్గొన్నారు....



## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి బట్టు అనిత, ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ అధికారిని టి.పుష్ప దీవెనలకు ఘన సన్మానం

**-సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ**




అవనిగడ్డ, మార్చి 20 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) కృషితో నాస్తి దుర్భిక్షం ఎక్కడ మంచి చేస్తే అక్కడే మంచి జరుగుతుందన్న చందంగా తాము పనిచేసే పంచాయతీలో నూరుశాతం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిరక్షనే తమ బాధ్యతగా పనిచేసే వారికే గుర్తింపు లభిస్తుందని నిరూపించారు పులిగడ్డ పంచాయితీ మహిళా అధికారిణులు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పెరేడ్ గ్రౌండ్ నందు ఉత్తమ సేవ అవార్డును పులిగడ్డ పంచాయతీ సెక్రటరీ బట్టు.అనిత, ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ అధికారిని టి.పుష్ప దీవెన కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగింది. దీనిని పురస్కరించుకుని శుక్రవారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దాసరి విజయకుమార్, వైస్ ఎంపిపి పులిగడ్డ పిచ్చేశ్వరరావులు ఉత్తమ అధికారినులుగా అవార్డులు అందుకున్న బి.అనిత, టి పుష్ప దీవెనలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్స్ వారికి రావడం అనేది ఎంతో నిబద్ధతగా పనిచేస్తేనే ఇలాంటి అవార్డ్స్ వస్తాయని ఈ అవార్డులు రావడం పట్ల మన గ్రామానికి ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. ప్రతి అధికారి తాము చేసే పనిని మనసుతో పెట్టి ప్రతి ఒక్కరు చేస్తే అవార్డులకు అర్హులవుతారని అన్నారు. ఎక్కడ పని చేసిన తమ గ్రామం కోసమే పనిచేస్తున్నామని అనుకుంటే ప్రతి గ్రామం సమస్యలు లేని గ్రామాలుగా తయారవుతాయాని అన్నారు.అలాగే తాము కూడా పులిగడ్డ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్. పి. బాలకృష్ణ, టి ఏ కిరణ్, వార్డ్ మెంబర్ చెన్ను రమేష్ , పంచాయతీ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ కొప్పనాతి రాంప్రసాద్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని అభినందనలు తెలియచేశారు.

## శివకేశవ ఆలయాలు టిటిడి దత్తత పై ఆనందంలో ప్రజలు



గోకవరం-నేటిసుబోదయ. ఎటువంటి చారిత్రాత్మకమైన నేపథ్యం లేని జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక ఏలేరు నది ఒడ్డున ఉన్న దేవాలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వాహకులు దత్తత తీసుకోవడంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేసిన కృషి, పట్టుదల ఏపాటిదో తెలియవస్తుందన్నారు. ఇర్రిపాక దేవాలయాలను అధికారికంగా దత్తత తీసుకున్నట్లు శుక్రవారం ఉత్తర్వులు అందడంతో నియోజవర్గ ప్రజలందరూ అనందంవ్యక్తం చేస్తున్నారు .నెహ్రూ నియోజకవర్గ సంక్షేమంతో ప్రజల మనసులతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనూ దేవుడు ఆశీస్సులను పొందగలిగారని ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి నాంది పలికిన ఎమ్మెల్యే నెహ్రూను పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారన్నారు. ఆలయాలను దత్తత ఇచ్చిన తరుణంలో శివ కేశవుల ఆలయాల నిర్మాణం ఏ విధంగా జరిగిందో, ఆ తరువాత మహా రుద్రాభిషేకానికి వచ్చిన విశేష ఆదరణ గురించి నెహ్రూ ప్రజలతో పంచుకున్నారు. దేవుడే దైవ కార్యక్రమాలకునన్నుఎంచుకున్నాడని ఎమ్మెల్యే నెహ్రూ దత్తత కార్యక్రమంలో తన ఆనందాన్ని వెలిబుచ్చారు. దత్తత కార్యక్రమం అనంతరం భారీగా వచ్చిన భక్తులకు గొప్ప అన్నదానం నిర్వహించారు .

## మహానంది అర్చకుడికి సీఎం చేతుల మీదుగా ఉగాది పురస్కారం



మహానంది, మార్చి 20, నంద్యాల : నేటి శుభోదయ నంద్యాల జిల్లా ప్రతినిధి నాగేంద్ర :మహానంది పుణ్యక్షేత్రంలో అర్చకుడిగా పనిచేస్తున్న రెంట చింతల వెంకట శేషయ్య శర్మ ఉగాది పురస్కారం అందుకున్నారు. గురువారం ఉగాది పండుగ పర్వదినాన విజయవాడలోని కళాక్షేత్రం నందు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు , క్షేత్రంలోని వేద పండితులు, అర్చకులు మరియు సిబ్బంది అభినందలు తెలిపారు.

## సాంబవరంలో ఎద్దుల బల ప్రదర్శన పోటీలను

**ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లి**



నంద్యాల 20 మార్చినేటి శుభోదయ నంద్యాల జిల్లా ప్రతినిధి నాగేంద్ర.:నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో ఉగాది పండుగ మరియు అంకాలమ్మ తిరుణాల సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బల ప్రదర్శన పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గ్రామీణ సంప్రదాయాలు మరియు సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రైతుల జీవితంలో అంతర్భాగమైన పశువుల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఈ పోటీలు యువతకు స్ఫూర్తినిస్తాయని, గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంబవరం గ్రామ మాజీ సర్పంచ్ జూపల్లి రామ్ గోపాల్ రెడ్డి , జూపల్లి రామ భూపాల్ రెడ్డి , జూపల్లి వెంకటరమణారెడ్డి , జిల్లెల్ల హుస్మద్దీన్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, జిల్లెల్ల చంద్రశేఖర్ రెడ్డి, కాండ్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, హుస్సేన్నా ,గోస్పాడు మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు

# మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కంబాల దంపతులు

**జాతర మహోత్సవాల లైటింగ్ నిమిత్తం 2 లక్షలు రూపాయలు విరాళంబి**



గోకవరం-నేటిసుబోదయ.:గోకవరం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు రాత్రి అమ్మవారిని దర్శించుకున్నారు.తొలిత ఆలయ కమిటీ సభ్యులు, వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరమహోత్సవాలు సందర్భంగా లైటింగ్ నిమిత్తం 2 లక్షలు రూపాయలు కంబాల శ్రీనివాసరావు విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుడు మండలం లో ఉగాది సంబరాలు

నేటి శుభోదయ : వెలుగోడు నంద్యాల జిల్లా ప్రతినిది నాగేంద్ర వెలుగోడు మండలం లో ఉగాది సంబరాలు అంబరాంటాయి.పండుగ సందర్భంగా మనిషి బండి లాగూ పోటీలు నిరవహించారు.ఇందులో భాగంగా గెలుపొందినవారికి మొదటి బహుమతి 4000 రూపాయలు రెండవ బహుమతి 3000 రూపాయలు మూడవ బహుమతి 2000రూపాయలు నాలుగవ బహుమతి 1000 రూపాయలుగ ఇచ్చారు. మొదటి బహుమతి గెలుచుకున్నా వ్యక్తి అలీ షేర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మతాలకు అతీతంగా నిర్వహించడం చాలా గొప్పతనం అని నిర్వాహకులైన తెలుగు శ్రీనివాసులు తురుపునాటి కృష్ణుడు శ్రీనివాసులు కౌలయ్య గారి రాముడి కీ కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ కార్యక్రమం లో భాగంగా అన్ని మతాల కులస్థులు మరియు సంఘము పెద్దలు కౌలయ్య గారి రాముడు , శ్రీనివాసులు, తెలుగు చిన్న రమణ ఎక్స ఎంపీటీసీ,తెలుగు మద్దయ్య, తెలుగు లింగేష్, ఎ. శ్రీనివాసులు, నాగేంద్ర, తెలుగు గోవిందు, తెలుగు చిన్న బుడ్డన,తదితరులు పాల్గొన్నారు....

# 21రంజాన్ సెలవులు

## పదోతరగతి ఆంగ్ల పరీక్ష ఏప్రిల్ 2కు వాయిదా

అమరావతి, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) సందర్భంగా ఈ నెల 21న సాధారణ సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం గురువారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం తొలుత జారీ చేసిన సాధారణ సెలవుల జాబితా ప్రకారం 20వ తేదీన రంజాన్ సెలవుగా నిర్ణయించారు. నెల వంక దర్శనం ఆధారంగా రంజాన్ పండగ శనివారం వస్తుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ నుంచి ప్రభుత్వానికి లేఖ అందింది. దీంతో 21వ తేదీ సాధారణ సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.శనివారం నిర్వహించాల్సిన పదో తరగతి ఆంగ్ల భాష పరీక్షను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ పరీక్షల విభాగం మొదట ప్రకటించిన షెడ్యూలు ప్రకారం శుక్రవారం ఈ పరీక్ష జరగాల్సి ఉంది. అయితే మొదట 20వ తేదీన రంజాన్ సెలవుగా నిర్ణయించడంతో ఆంగ్ల పరీక్షను 21న నిర్వహించాలని నిర్ణయించారు. తాజాగా రంజాన్ సెలవు శనివారానికి మారడంతో.. ఆంగ్ల పరీక్షను అన్ని పరీక్షలు ముగిశాక ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించనున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**-విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**



గన్నవరం, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికీ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో ఉన్నారని తెలిపారు. ఇమామ్‌లు మరియు మౌజన్‌ల గౌరవ వేతనాల నిమిత్తం ప్రభుత్వం రూ. 45 కోట్ల భారీ నిధులను విడుదల చేసారని వివరించారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాల బకాయిలను, రంజాన్ కానుకగా కూటమి ప్రభుత్వం ఒకేసారి క్లియర్ చేసిందని యార్లగడ్డ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి సామాజిక, ఆర్థికాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పథకాలను పునరుద్ధరిస్తూ, మైనారిటీల ఆత్మగౌరవాన్ని కాపాడేలా అడుగులు వేస్తున్నామని యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవం



యాడికి మార్చి 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని కమలపాడు పంచాయతీ పరిధిలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం నాడు వేద పండితుడు హరి స్వామి పవన్ స్వామి ఘనంగా నిర్వహించారు. భక్తులకు సౌకర్యాలని గంగవరం ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దాదాపుగా 10 వెహికల్స్ యాడికి కొత్త రాయుడు స్వామికి ఉచితంగా ఏర్పాటు చేశారు. కళ్యాణమనంతరం స్వామివారి లడ్డు, స్వామి వారి ఫోటోలు ఉచితంగా పంపిణీ చేశారు. స్వామి వారి కళ్యాణానికి గంగవరం వైష్ణవి రవితేజ దంపతులు రవ్వ శ్రీనాథ్ హర్షిని దంపతులు చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ అనంతరం అల్పాహారము విందు భోజనం రవ్వ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగవరం చంద్రయ్య, సత్యనారాయణ, రాజు, శేఖర్, సూరి, ప్రసాద్, శ్రీధర్, రాజేంద్ర, రాజా, రవ్వ ఫ్యామిలీ తరపున మోహన్, పుల్లయ్య ,రాము, మహేష్, మధు, శ్రీహరి, బాల పుల్లయ్య అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



## ఏబీఎన్ పూర్ణ భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, విప్ యార్లగడ్డ వెంకటరావ్, వెనిగండ్ల రాము



విజయవాడ, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏబీఎన్ ఛానల్ బ్యూరో రిపోర్టర్ కాసంనేని పూర్ణచంద్రరావు (పూర్ణ) ఆకస్మిక మృతి విషాదకరమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు విచారం వ్యక్తం చేశారు. విజయవాడ పడమటలోని పూర్ణ స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్ణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. అందరితో కలివిడిగా ఉంటూ ఏమాత్రం మొహమాటం లేకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగిన జర్నలిస్టుని కోల్పోవడం బాధాకరమన్నారు. పూర్ణ లేని లోటు ఆయన కుటుంబానికే కాకుండా జర్నలిజానికి, పేద ప్రజలకు తీరనిలోటని పలువురు పేర్కొన్నారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్ట్ ల నాయకులు, తోటి రిపోర్టర్ లు నివాళులు అర్పించి సానుభూతి తెలిపారు.

## అన్నమయ్యపురంలో దశావధాన సురభిళం



విజయవాడ, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అన్నమయ్యపురంలో దశావధాన సురభిళంశ్రీ పరాభవ నామ ఉగాది పర్వదిన సందర్భంగా అన్నమాచార్య భావనా వాహిని, "మీతో" సంస్థల సంయుక్త నిర్వహణలో భాగ్యనగరం హైటెక్ సిటీ అన్నమయ్య సదన్ కళావేదికలో జరిగిన శ్రీ సురభి శంకరశర్మ దశావధానం ఆద్యంతం రసజ్ఞులను అలరింపజేసింది.ఈ అవధానానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు కసిరెడ్డి వేంకటరెడ్డి సంచాలకులుగా వ్యవహరించారు. ప్రాశ్నికులుగా నిషిద్ధాక్షరిఎవాడవల్లి బాలకృష్ణమూర్తి,న్యస్తాక్షరిఎడాక్టర్ పి.కమలసుధారాణి, దత్తపదిఎడాక్టర్ పొన్నెకంటి సూర్యనారాయణ, సమస్యఎటి.భ్రమరాంబిక, వర్ణనఎడాక్టర్ జిల్లెళ్ళ వరప్రసాద్, ఆశువుఎసింగం ఫణికుమార్, కావ్య పఠనంఎఓర్చు రాజారాం, మీమాట నాపాటఎవారణాసి కోటేశ్వరశర్మ, ఘంటాగణనంఎ పి.లింగమూర్తి, అప్రస్తుత ప్రసంగం వేపా పార్వతీశం వ్యవహరించారు. దత్తపది అంశంలో మోడీ,పుతిన్,ట్రంపు,కిమ్ పదాలను యిచ్చి భారతార్థంలో శార్దూల వృత్తంలో కోరగా,ఒమ్మున్ జేయగ జూచు కౌరవులు మి"మ్మోడి" చుటే ధ్యేయమైనమ్మున్ బిల్చియు చం"పుతిన్న"గను విన్నాణంబు చూపించుచున్సమ్మోదంబగు నెట్లు సంధిమనకున్ చ"ట్రంపు" బంధాలతో,"కిమ్మీ"రాంతక, భీమసేన వినుమా, కీడెంచి మేలెంచుమా.అని ద్రౌపది భీమ సేనునితో అన్ననట్లుగా అవధాని పూరించారు. సమస్య అంశంలో"కోకిల కూయుచుండగను కూయుచునుండెను కాకులన్నియున్ "అని ఇవ్వగా ప్రాకట వృద్ధి రాగములు భారత మందున వచ్చె మోడితో కేకలు వేసి కొందరిట కీడుదలంప ప్రధాని పై మైకము కమ్మి వాగెదరు మాన్యత వీడియు దుష్టబుద్ధితోకోకిల కూయుచుండగను కూయుచునుండెను కాకులన్నియున్' అని పూరించారు.మీమాట- నా పాట అంశములో అన్నమాచార్యుని పదశోభపై పాటను కోరగా అన్నమయ్య అన్నమయ్య తెలుగు జాతి ఖ్యాతివయ్యతాళ్ళపాక అన్నమయ్య పదకవితల ధాతవయ్యనీపాటల సప్తగిరుల ఎదిగి ఎదిగి పొంగెనయ నీమాటల భక్తజనుల ఒదిగి ఒదిగి సాగెనయఅంటూ పూరించారు.అవధానానంతరం ప్రాశ్నికులను,అవధానిని అన్నమాచార్యభావనావాహిని అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ ఘనంగా సత్కరించారు

## యువకుడి ప్రాణాలు కాపాడిన బాపట్ల రూరల్ పోలీస్.



బాపట్ల నేటి శుభోదయమార్చి 20 :బుధవారం రాత్రి సుమారు 6 గంటల సమయంలో బాపట్ల బీచ్ అవుట్ పోస్ట్ డ్యూటీలో ఉన్నటువంటి కానిస్టేబుల్ అయిన పులి .వెంకట్రావు తన విధుల్లో భాగంగా బీచ్ డ్యూటీ నందు ఉండగా ఒక వ్యక్తి ఒంటరిగా ఒత్తిడిగా కూర్చుని ఉండడం గమనించి అతని తో మాట్లాడగా సదరు వ్యక్తి ముద్దవగాని. రాజశేఖర్ రెడ్డి అని తనది తంబాలపల్లి మండలం, కేసువారిపల్లె గ్రామం, అన్నమయ్య జిల్లా అయినట్లు తను బీటెక్ పూర్తి చేసినట్లు విజయవాడకు ఇంటర్వ్యూకి వచ్చినట్లు ఇంటర్వ్యూలో సెలెక్ట్ కాకపోవడం చేత తను మనస్థాపంనకు గురై బాపట్ల బీచ్ నందు పురుగుల మందు తాగి చనిపోవాలని నిర్ణయించుకొని పురుగుల మందు కొనుక్కొని బీచ్ కొచ్చి కూర్చున్నట్లు తన బ్యాగ్ లో పురుగుల మందు ఉన్నట్లు తెలుపగా వెంటనే సదరు వ్యక్తితో మాట్లాడి బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ కి అతనిని తీసుకురాగా బాపట్ల రూరల్ సిఐ అయినా ప్రభాకర్ రావు సదరు వ్యక్తికి కౌన్సిలింగ్ ఇచ్చి తన పేరెంట్స్ ను పిలిపించి ఈరోజు అనగా 19/3/26 న రాజశేఖర్ రెడ్డిని అతని తల్లిదండ్రులకు అప్పగించడమైనది తమ విధుల్లో ఎంతో చురుకుగా ఉండి ఒక వ్యక్తిని సేవ్ చేసిన బాపట్ల బీచ్ అవుట్ పోస్ట్ కానిస్టేబుల్ పులి వెంకటరమణ గారిని సిఐ అభినందించినారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రభాకర్ రావు మరియు ఎస్సై అలేఖ్య స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా గుణానికి ప్రతిరూపం రంజాన్ పండుగ అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్.

**ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) శుభాకాంక్షలు**

**అఖండ ఫౌండేషన్ ద్వారా నిరంతరం పేదల సేవలో ఉంటాం:**

**బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్**




బాపట్ల నేటి శుభోదయ, మార్చి 20 ,ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని పురస్కరించుకుని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం కేవలం ఉపవాస దీక్షలకే పరిమితం కాకుండా, త్యాగం, సహనం దానధర్మాలు వంటి ఉన్నత మానవీయ విలువలను సమాజానికి నేర్పిస్తుందని విన్నకోట సురేష్ పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన దీక్షలు ఆచరించి, ఆత్మశుద్ధితో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. బాపట్ల నియోజకవర్గంలో అఖండ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక విద్యా, వైద్య సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తెలిపారు. భవిష్యత్తులో మైనార్టీల అభ్యున్నతి కోసం మరిన్ని ఉపాధి హామీ పథకాలను ఫౌండేషన్ ద్వారా చేపడతామని అన్నారు. బాపట్ల పట్టణంలో మత సామరస్యం వెల్లివిరియాలని, హిందూ-ముస్లింల సోదరభావం ఎల్లప్పుడూ బలంగా ఉండాలని సురేష్ కోరారు. కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ మైనార్టీల హక్కుల రక్షణకు, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. ప్రతి ముస్లిం సోదరుని ఇంట రంజాన్ పండుగ వెలుగులు నింపాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అఖండ ఫౌండేషన్ ఎల్లప్పుడూ పేదవాడి వెంటే ఉంటుంది. మీ అందరికీ ఈద్ ముబారక్!" అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు..

## ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ' సారధ్యంలో 'మన ఊరు...మన ఎమ్మెల్యే...మన పల్లె బాట' కార్యక్రమం..

**- గత 20 ఏళ్లుగా తీరని డ్రైనేజీ సమస్యకు నేడు విముక్తి..!!**

**- హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన మహిళలు, ప్రజలు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామంలో పల్లె పండుగ 2.0, మన ఊరు...మన ఎమ్మెల్యే...మన పల్లె బాట కార్యక్రమం విజయవంతంగా జరిగింది. దీనిలో భాగంగా రాజానగరం నియోజకవర్గం శాసనస భ్యులు బత్తుల బలరామకృష్ణ గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. గ్రామంలో ముఖ్యంగా గత 20 ఏళ్లుగా తీరని సమస్యగా ఉన్నటువంటి డ్రైనేజీ సమస్య గురించి తెలుసుకుని పరిష్కారం చూపించడం జరిగింది. రాబోయే వేసవి కాలంలో విద్యుత్ కోతలు లేకుండా 24/7 విద్యుత్ అందించేలా గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ , విద్యుత్ స్థంబాలు, వీధి లైట్లు, మంచి నీటి కుళాయిలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామస్తులు ఎన్నోసార్లు అప్పటి నాయకులకు మొరపెట్టుకున్నా, పదే పదే విన్నవించినా పాత ప్రభుత్వం ఈ డ్రైనేజీ సమస్యను పూర్తిగా గాలికొదిలేసిందని ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కాలయాపన చేయడంతో గ్రామంలో అపరిశుభ్రత పెరిగి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని స్థానిక నాయకులు అంటున్నారు. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ స్వయంగా రంగంలోకి దిగి సమస్య మూలాలను పరిశీలించారు. రాజమండ్రి సబ్ కలెక్టర్ ఎస్.భాస్కర్ రెడ్డి, రాజానగరం ఇంచార్జ్ ఎం.ఆర్.ఓ. పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ గంగరాజు, మండల సర్వేయర్ అనిత, ఇతర అధికారులు, స్థానిక పెద్దలు, కూటమి నాయకుల సమక్షంలో చర్చలు జరిపి పారదర్శకంగా ఈ సమస్యకు పరిష్కారం చూపారు. డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం రైతులు ఉల్లింగి మచ్చారావు, ఉల్లింగి సత్యనారాయణలతో ప్రత్యేకంగా చర్చించి వారి ఆమోదంతో స్థలాన్ని పంచాయతీ వారికి ఇప్పించి డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చొరవ చూపి 20 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించడం పట్ల కొత్త తుంగపాడు గ్రామస్థులు హర్షం వ్యక్తం జనసేన నాయకులు పేర్కొన్నారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



పులిచెర్ల, మార్చి 20,(నేటి శుభోదయ) :పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పులిచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సురేంద్రనాథ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసం శాంతి, సహనం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సామరస్యంతో జీవించాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం అందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని ప్రార్థించారు.

## కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయుడం నిరుద్యోగ యువతికి వరం

**-పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్**




పెనమలూరు, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం నిరుద్యోగ యువతకు వరమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి , కూటమి నాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు.సమావేశంలోమాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకి కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం వరమన్నారు.లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారంగతంలో డీఎస్సీ నిర్వహించడం,కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకాలు చేయడం, ఇప్పుడు10,090ఉద్యోగాల జాబ్ కేలండర్ విడుదల చేసి అన్న మాట నిలబెట్టుకున్నారన్నారు.16 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి రాబోయే ఐదు,ఆరు సంవత్సరాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగుల కలపనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడమే కాకుండా, రాష్ట్రంలో సంక్షేమాన్ని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు హామీలే కాకుండా ఎన్నికల్లో ఇవ్వని దివ్యాంగ శక్తి వంటి అనేక సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు ఇవ్వటం కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లో డీఎస్సీ లో గాని, పోలీస్ శాఖలో గాని, గ్రూప్ వన్, గ్రూప్ టు,ఎం ఎస్ ఎం ఈ,ఎలక్ట్రానిక్,ఐటి,ఇలా అన్ని రంగాలలో ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఉద్యోగ కల్పన చేయటం జరిగిందన్నారు. ఆనాటి వైసిపి ప్రభుత్వం యువతను పెడదారి పట్టించి గంజాయికి మద్యానికి బానిసలు చేసిందన్నారు. ఉపాధి కల్పించే, పరిశ్రమలు వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి, ఇటువంటి బెదిరింపు చర్యల వల్ల యువత ఉపాధి కోల్పోయి ఎంత నష్టపోయాము చూసామన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, బిడ్డల భవిష్యత్తుకు ప్రాధాన్యతిస్తూ త్రిశ్శుల వ్యూహంతో పనిచేస్తుంది. ఒక్కసారి ప్రజలు గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంతి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్ పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనందప్రసాద్ రజక్ కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు ఏ కుల విజయేంద్ర షేక్ బుజ్జి షేక్ ఇమామ్ ఎర్రగడ్డ సుచిత్ర తుమ్మల రామకుమార్ బొంగరాల అబ్రహం విగ్నేష్ చౌదరి కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...

## వైసిపికి బూత్ కమిటీలు కీలకం



పులిచెర్ల, మార్చి 20,(నేటి శుభోదయ) : వైసిపి పార్టీకి బూత్ కమిటీలు కీలకమని పుంగనూరు నియోజకవర్గ బూత్ కమిటీల కన్వీనర్ రమేష్ రెడ్డి అన్నారు. తిరుపతిలో శుక్రవారం వైసీపీ బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు భూమాన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. పుంగనూరు నియోజకవర్గం బూత్ కమిటీల కన్వీనర్ రమేష్ రెడ్డి.. బూత్ కమిటీల నిర్వహణ విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పులిచెర్ల మండలం వైసీపీ అధ్యక్షుడు చెరుకు నాదముని రెడ్డి, సదుం మండలం వైసీపీ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కారాలు

**- కపిలవాయి నమశ్శివాయ శర్మచే పంచాంగ శ్రవణం,**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు కోరుకొండ లోని స్థానిక హరేరామ మందిరం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. అనంతరం కపిలవాయి నమశ్శివాయ శర్మచే పంచాంగ శ్రవణం చేశారు. మండల వివిధ గ్రామాలనుంచి పౌరోహిత్యం మరియు అర్చకత్వ విభాగంలో కొంతమంది పెద్దలకు సన్మానాలు చేశారు. తదుపరి ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ చుట్టుపక్కల మండలాలు నుంచి పెద్ద ఎత్తులో పార్టీలకతీతంగా ప్రముఖులు,నాయకులు, స్థానికులు ఈ ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పరాభవ నామ సంవత్సరంలో రాజు గురుడు అవ్వడం మూలంగా అన్ని రాశుల వారికి గురు బలం ఉంది.యజ్ఞ యాగాది క్రతువులు చెయ్యాలి లేదు అవకాశం లేని వారు చేసే వారికి సహకారం చెయ్యాలి అని శర్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దింటి విద్యాసాగర్, కాశీభొట్ల నరసింహమూర్తి, భగవాన్ శర్మ, రవీంద్ర, గణపతి, కార్యవర్గ సభ్యులు,సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం శ్రీ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు పరస శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు.



## సహనం,సోదరభావం, దాతృత్వానికి ప్రతీకగా రంజాన్

**-రంజాన్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**



అమరావతి మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సహనము, క్రమశిక్షణ, దాతృత్వం వంటి విలువలను ఆచరిస్తూ రంజాన్ పండుగను జరుపుకోవడం సమాజానికి ఆదర్శప్రాయమని మంత్రి పేర్కొన్నారు. రంజాన్ పండుగ కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాకుండా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అచ్చెన్నాయుడు అన్నారు. పరస్పర గౌరవం, ప్రేమ, సహకారం ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, వారి జీవితాల్లో సంతోషం, భద్రతను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ పర్వదినం ప్రతి కుటుంబానికి ఆనందం, శాంతి, సుభిక్షం తీసుకురావాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

## మానవత్వ విలువలతో అల్లాహ్ ను అనుసరించడం అభినందనీయం

**-పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్**



పెనమలూరు, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మత సామరస్యం, పేదలకు సహాయం వంటి మానవత్వ విలువలతో అల్లాహ్ ను అనుసరించడం అభినందనీయమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంపరిధిలోని గోసాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహమ్మద్ ఆరిఫ్ ఇఫ్తార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకుని నియమ, నిష్టలతో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టడం, అల్లాహ్ కరుణ కటాక్షాలు పొంది సుఖసంతోషాలతో ఉంటారన్నారు.యందువ రాంబాబు, మాబూ సుభానీల ఆధ్వర్యంలో ఉపవాసాలు ఆచరించిన ముస్లిం సోదరులకు పళ్ళు, స్వీట్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారుపూడి ధనకోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కోయా ఆనంద్, కార్పొరేషన్ డైరెక్టర్లు శౌంతి శివరామ్ ప్రసాద్, పీతా గోపి, నాని, సంగేపూ రంగారావు, షేక్ రవూఫ్, కోనేరు వెంకటేశ్వరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## చింతలాయపల్లెలో వైభవంగా శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణం



యాడికి మార్చి 20 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: ఉగాది పండుగను పురస్కరించుకుని యాడికి మండలం, చింతలాయపల్లె గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తుల సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. ముఖ్య విశేషాలు: కళ్యాణ మహోత్సవం: వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు గోవింద నామ స్మరణతో స్వామివారిని కొలిచారు.అన్నదాన కార్యక్రమంకళ్యాణం అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దశాబ్ద కాలంగా చల్లని సేవ - పప్పు వారి కుటుంబం: గత 10 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న సంప్రదాయాన్ని పాటిస్తూ, ఈ ఏడాది కూడా పప్పు వారి కుటుంబ సభ్యులు భక్తుల దాహార్తిని తీర్చడానికి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ వేడిని సైతం లెక్కచేయక స్వామివారి సేవలో భాగంగా వారు చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..భక్తి శ్రద్ధలతో పాటు, తోటి భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో పప్పు వారి కుటుంబం చేస్తున్న ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం పది కాలాల పాటు ఇలాగే కొనసాగాలని గ్రామస్తులు కోరుకున్నారు...



## నంద్యాల జిల్లా ప్రజలకు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ...**



నేటి శుభోదయ నంద్యాల :నంద్యాల జిల్లా ప్రతినిధి :హితాన్ని బోధించే పండుగ రంజాన్ పండుగ అని, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఈ సందర్భంగా38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ముస్లిం సోదరుల కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరుల కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని, ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ దీవెనలతో నంద్యాల జిల్లా 38 వార్డు ప్రజలకు సకల శుభాలు కలగాలని తాటికొండ బుగ్గ రాముడు పేర్కొన్నారు....

## ఈనెల 25న వెలుగోడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేలంపాట

**విలేకరు తో మాట్లాడుతున్న మల్లినరేంద్ర**



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి :2026 వ సంవత్సరము మార్చి నెల 25 వ తేది బుధవారము వెలుగోడు గ్రామ పంచాయితికి సంబధించిన 2020-2027వ సంవత్సరపు మార్కెట్ల వేలాలు 01-04-2026 వ తేది నుండి 31-03-2027 వెలుగోడు గ్రామ పంచాయితి కి సంబధించిన ప్రతిఫలమిచ్చు కార్యములు సంత మార్కెట్, బస్టాండు, మరియు జంతు వధశాల లను 01-04-2026 3 తేది నుండి 31-03-2027 వ తేది వరకు అనగా ఒక సంవత్సరము పాటు రుసుములు వసూలు చేసుకొనుటకు మార్చి నెల 25 వ తేది బుధవారము ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయితి అపరణంలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహణాధికారి జి. మల్లినరేంద్ర తెలిపారు వేలంలో పాల్గొనదల్చినవారు సంత మార్కెట్కు డిపాజిట్ 50,000/- రూపాయలు, బస్టాండుకు డిపాజిట్ 50,000/- రూపాయలు, జంతు వధశాలకు డిపాజిట్ 30,000/- రూపాయలు డిఐడి ద్వారా చెల్లించి వేలంలో పాల్గొనవలెను. పేలాలు దక్కించుకున్నవారు 3% స్టాంపు ద్యూటి ఖచ్చితముగా చెల్లించవలెను మరియు కరారు నామ (అగ్రిమెంటు) వ్రాసి ఇవ్వవలెను, వేలం పాటలో పాల్గొనదల్చినవారు గ్రామ పంచాయితికి ఏలాంటి బాకి వుండరాదు. మిగితా విషయాలు ఆఫీసు నందు అడిగి తెలుసుకొనవలెను.

## యువత క్రీడలపై ఆసక్తి చూపాలి

**-ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు**

**-వెనిగండ్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన రావి.**

**-పోటీలో 82 జట్లు పాల్గొన్నట్లు వెల్లడించిన నిర్వాహకులు వి. ఆర్. బాయ్స్**



గుడివాడ మార్చి 20( అజయ్ నారగాని,- నేటి శుభోదయ ) నేటి యువతరం చదువుతోపాటుగా క్రీడలపై ఆసక్తి చూపాలని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ధృఢత్వంతో పాటుగా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో వెనిగండ్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను కూటమి నాయకులతో కలిసి ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్ వేసి తొలి రోజు పోటీలను ప్రారంభించిన రావి, కూటమి నాయకులు యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడుతూ సందడి చేశారు.చక్కటి ఆలోచనతో టోర్నమెంట్ నిర్వహిస్తున్న వి ఆర్ బాయ్స్ ను రావి అభినందించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో యువకులు క్రికెట్ ఆడాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నామని, నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీల్లో 82 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు,అందుగుల ఏసు పాదం, వి ఆర్ బాయ్స్, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**-కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



మచిలీపట్నం, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటూ, అందరితో సోదర భావంగా వెలుగుతూ ఘర్షణలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కృష్ణాజిల్లా ఎస్. పి. వి. విద్యాసాగర్ నాయుడు అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లింలందరూ నెలరోజుల పాటు నియమనిష్ఠలతో, కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత సాయం చేస్తూ సేవా దృక్పథాన్ని, చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాస విశిష్టత అని, సర్వమత ఐకమత్యానికి, సద్భావన, సర్వమానవ సమతకు ప్రతీక అని పేర్కొన్నారు.ఈ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలని, అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరూ ఐక్యమత్వంతో, కుల మతాలకు అతీతంగా సోదరభావంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కనెక్షన్ కావాలా.

**91549 70454 నంబరుకు కాల్ చేయండి**

**-ప్రయోజనాలతో పాటు పూర్తివివరాలు తెలుసుకోండి**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

విజయవాడ, మార్చి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలో ఎవరికైనా పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) కనెక్షన్ కావాలనుకుంటే కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) నంబరుకు కాల్ చేయొచ్చని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గృహాలు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లు తదితరాలకు సురక్షితమైన, నిరంతర గ్యాస్ సరఫరా అందించేలా పీఎన్‌జీ కనెక్షన్లకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. పీఎన్‌జీ ప్రయోజనాలతో పాటు పూర్తి వివరాలను ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న సిబ్బంది వివరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని గ్యాస్ సరఫరా స్థితిగతులు, భవిష్యత్తు కార్యాచరణ తదితరాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సరఫరా వ్యవస్థను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. గౌరవ సీఎం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దన్నారు. పీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు సుస్థిర భవిష్యత్తు ఇంధన భద్రతకు సోపానాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# 'పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది

**– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**

**– గ్రామ కమిటీలు అనుబంధ కమిటీల ఏర్పాటు పై పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త కష్టాన్ని గుర్తించి రానున్న రోజుల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని రాజనగరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు జక్కం పూడి రాజా పేర్కొన్నారు. రాజానగరంలో ఎస్వీ రాజు ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధం విభాగాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఐదు అంకెల్లో కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నాం. రానున్న రోజుల్లో ఏ విభాగానికి సంబంధించిన సమస్యలపై ఆయా విభాగాల కమిటీలు భాగస్వామ్యులు కావాలని మాజీ ఎమ్మెల్యే రాజా సూచించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు బాధ్యత తీసుకుని ఆయా గ్రామాల్లో ఉండే



అనుబంధ కమిటీలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ వర్తించే విధంగా నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల నియామకంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించమన్నారు. స్థానిక సమస్యలపై ఆయా గ్రామ కమిటీలు చర్చించుకుని అందర్నీ సమన్వయ పరుచుకుని ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే రాజా సూచించారు. పార్టీ పిలుపు ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. మండలంలోని మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి స్వర్ణ శఠగోపాన్ని చేయించిన భక్తులు

**– ఎమ్మెల్యే సత్యానందరావు సంక్షమంలో స్వామి వారి ఆలయానికి అందజేసిన రాఘవరాజు, సూర్యనారాయణరాజు**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె):కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు శ్రీ స్వామి వారికి భీమవరం వాస్తవ్యులు 108 గ్రాములు సుమారు 17 లక్షల విలువగల స్వర్ణ శఠగోపం వుద్దరాజు సత్యవతమ్మ పేరున వారి కుమారులు రాఘవరాజు, సూర్యనారాయణ రాజు లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంక్షమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ



చైర్మన్ ముదునూరి వెంకటారాజు (గబ్బర్ సింగ్), ఆలయ ధర్మకర్తలి సభ్యులు తమ్మన సాయి ప్రసాద్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలంటూ పాదయాత్ర చేస్తున్న నరసింహం

పెనుగంచిప్రోలు, రాథోడ్, మార్చి 20 :: తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశల చాటి ప్రతి తెలుగు వాడి గుండెలో నిలిచిపోయిన మహా మనిషి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు. కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా లో 33 రోజుల నుండి సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన పి ఎల్ నరసింహం పాదయాత్ర చేసుకుంటూ శుక్రవారం పెనుగంచిప్రోలు కు చేరుకున్నారు. వారికి గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు స్వాగతం పలికినారు శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్, గుగులోతు రమేష్ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నలపనేని కొండ, బోవనారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పేట్ మండల అభివృద్ధికి 1.30 కోట్ల నిధులు మంజూరు

**ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

నేటి శుభోదయ వికారాబాద్ 20మార్చి :వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలానికి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉగాది కానుకగా కోటి ముప్పై లక్షల రూపాయల (1.30 కోట్లు) నిధులు మంజూరు చేశారు. మాజీ శాసన సభ్యులు, బీజేపీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ కే.ఎస్ రత్నం చొరవతో ఈ నిధులు ఎన్‌జిఆర్ఐ మరియు ఎంపీ నిధుల ద్వారా విడుదలయ్యాయి.గ్రామాల్లో రోడ్ల నిర్మాణం సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులను ప్రారంభించేందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు రత్నం గ్రామాల పర్యటనకు రానున్నట్లు మండల బీజేపీ నాయకులు వెల్లడించారు.ఈ నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజలు, నాయకులు బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్జాల్ లో చలివేంద్రం ప్రారంభోత్సవం

**-మానవసేవయే మాధవసేవ! ప్రజలందరికీ ఉగాది పండగ శుభాకాంక్షలు**

**-వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ప్రారంభం**

**-బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు)**

నేటిశుభోదయ: తలకొండపల్లి:మానవసేవయే మాధవసేవ ఉగాది పండగ సందర్భంగా వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించిన తిరుమణి రాఘవేందర్ గౌడ్ (గట్టు),రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై వేసవికాలం వస్తుండడంతో బాటసారిలకు దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.గురువారం ఉగాది పండుగ కావడంతో ఉగాది పచ్చడితో ప్రారంభించడం జరిగింది.తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో డబ్బు సంపాదనతో మానవ విలువలు కోల్పోతున్న సందర్భంగా మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా ఉగాది పండగ సందర్భంగా వేసవి కాలాన్ని పురస్కరించుకొని బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించిడం జరిగింది. ఈ పుణ్య కార్యక్రమానికి హాజరైన ప్రముఖులకు, నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శివ విజయ్ కుమార్,అంబాజీ,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, ఎండి,ఆజిజ్, ఎం డి,ఆరిఫ్,ఎం డి అబ్బాస్,శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్ ,యాదగిరి,సుధాకర్,రాము,విష్ణు, రాజు,మహేష్,కుమార్,రాఘవేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన "త్రివేణి" డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి పాఠశాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదర సోదరీమణులకు అత్యంత పవిత్ర మాసమని,ఆకలిని త్యాగాన్ని అర్థం చేసుకుంటూ దైవానికి దగ్గరయ్యేలా చేస్తుంది అని, అలాగే సమాజంలో శాంతి సోదర భావాన్ని, పరమత సహనాన్ని పెంపొందిస్తుందని, ఈ మాసంలో చేసే రోజా, దానధర్మాల వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనం చేకూరుతుందని తెలియజేస్తూ ముస్లిం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, విద్యార్థిని, విద్యార్థులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా ఖురాన్ ఆవిర్భవించిందని, నెలరోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించి, దైవ ప్రార్థనలు దానధర్మాలు చేస్తూ ఆత్మీయతను, క్రమశిక్షణ పెంపొందించుకుంటారని, చివరి రోజు నెలవంకను చూసి ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) జరుపుకుంటారని, పండగ రోజు రుచికరమైన సేమియా (షేర్ కుర్మా) అందరికీ పంచుతూ ఒకరికొకరు ఆలింగనాలు చేసుకుంటూ, ఆత్మీయత చాటుతూ, శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ముస్లీం సోదరుల పెద్ద పండుగ రంజాన్ అని,ఈ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, సుడా మాజీ చైర్మెన్ బచ్చు విజయ్ కుమార్, బిఆర్ ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. నగరంలోని త్రి టౌన్ ప్రాంతంలో గల 32 వ డివిజన్ లో పార్టీ డివిజన్ అధ్యక్షులు నన్నే పఠాన్ అద్యక్షతన జరిగిన రంజాన్ తో ఫా కిట్ ల పంపిణీ కార్యక్రమం లో ఆయన అతిధి గా పాల్గొని కోట్లను 50 మందికి పంపిణీ చేశారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో విశిష్ట మైనదని అన్నారు.ప్రతీ ఒక్కరూ మానవాళి సుఖశాంతులు కోసం ప్రార్థనలు చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నామవరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# - జాతీయోద్యమ అమరవీరుల సంస్మరణ దినోత్సవం విజయవంతం చేయాలి

**- జిల్లా, మండల కేంద్రాల్లో సభలు జయప్రదం చేయండి**

**- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మార్చి 23 దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయోద్యమ అమరవీరుల సంస్మరణ దినోత్సవం విజయవంతం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది.శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన ఖమ్మం జిల్లా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం లో ఖమ్మం జిల్లా లో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ అమరత్వం పొందిన మార్చి 23 న జాతీయోద్యమ స్ఫూర్తితో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వలసవాద, సామ్రాజ్యవాద అనుకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం లో రైతులు, వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యం కావాలని సమావేశం కోరింది, వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతి జరపాలని కోరారు, ఖమ్మం జిల్లా లో వెంటనే మార్క్ ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి అని డిమాండ్ చేశారు. రైతు భరోసా విడదల వారిగా కాకుండా ఒకే దఫా రైతు బ్యాంకు ఖాతా లకు జమచేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం లో బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి రమేష్, కోలేటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, మేరగు సత్యనారాయణ, మలీదు నాగేశ్వరరావు,ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ఐక్యతకు నిదర్శనం ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు

కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ సీతా రామాంజనేయ దేవస్థాన ఆలయ కమిటీని గ్రామ సర్పంచ్ బొజ్జ సంతోష శ్రీశైలం గారి ఆధ్వర్యంలో ఘనంగా మరియు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమం భక్తి వాతావరణంలో, గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించబడింది. కమిటీ గౌరవాధ్యక్షుడిగా బొజ్జం శ్రీశైలం యాదవ్‌ను ఎంపిక చేయగా, అధ్యక్షుడిగా పిల్లి అమరేష్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శిగా కడియాల శేఖర్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గంప శ్రీనివాస్ గుప్తా, గంజాయి దశరథం, తలసాని రమణారెడ్డి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా గుంటి కుమార్, ఢిల్లీ బాలు, మంగలి మహేష్, తిరుమని రాజేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. కోశాధికారిగా కుమ్మరి రాములు నియమితులయ్యారు. సభ్యులుగా తలసాని భూపాల్ రెడ్డి, చాకలి రాములు, పిట్టల అంజయ్య, తలసాని ప్రవీణ్ రెడ్డి, పులిమామిడి నగేష్, కడియాల యాదయ్య,

గంజాయి రామచంద్రి, తిమ్మగల అంజయ్య తదితరులు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో తలసాని పవన్ కుమార్ రెడ్డి, పోలేముని సతీష్, బైకాని శేఖర్, భోగ కుమార్, భోగ శ్రీకాంత్, భోగ శ్రీను, పిట్టల బాలరాజ్, భోగ మల్లేష్, దొబ్బల కృష్ణయ్య, మంచే కృష్ణయ్య, కడియాల అంజయ్య, తిమ్మగల రామచంద్రి, పిల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు. కొత్త కమిటీ ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీ.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు. అలాగే మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయం, వృత్తి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ (ఓనర్ కమ్ డ్రైవర్) పథకం కింద సబ్సిడీతో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు కార్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**లంకా లక్ష్మీకాంత్ రెడ్డి**

నేటి శుభోదయ వికారాబాద్ 20 మార్చి : పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా 22వ వార్డు ప్రజలకు మరియు వికారాబాద్ పట్టణ వాసులకు లంకా లక్ష్మీకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మనకు శాంతి, సహనం, దాతృత్వం వంటి గొప్ప విలువలను నేర్పించే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు.ముస్లిం సోదరులు ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సమాజంలో సహానుభూతి మరియు సేవాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తారని ఆయన అభినందించారు. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ, అందరూ ఐక్యతతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.రంజాన్ పండుగ మన సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరచాలని, అందరికీ శాంతి మరియు సంతోషాలను తీసుకురావాలని లంకా లక్ష్మీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక రైళ్ళను నడపాలి

కారేపల్లి, నేటి శుభోదయ ::: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం లో ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలి.ప్రతిఏటా శ్రీరామనవమి రోజున భద్రాద్రి సీతారాములవారి కళ్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం కూడా ఆనవాయితీగా వస్తుంది.అంతే కాకుండా సీతారామ కళ్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరామచంద్రుడికి కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా ఈ పట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా హాజరవుతారు.ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ సీతారామ కళ్యాణం, శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు.భద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉండగా ఈ స్టేషన్ వరకు రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగ్యపడుతుండగా ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయం.దీనితో ఈ వేడుకలకు హాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గంగానే భద్రాచలం చేరుకుంటారు.ఈ సంవత్సరం అయినా రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరిగే శ్రీరామనవమి, 28వ తేదీ జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని భక్తులు కోరుతున్నారు.సికింద్రాబాద్-భద్రాచలం రోడ్ విశాఖపట్నం- భద్రాచలం రోడ్డు తిరుపతి-భద్రాచలం రోడ్డు బల్లార్షా-భద్రాచలం రోడ్డు మధ్య వయా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

# కార్మిక, వ్యవసాయ, ప్రజామోగ్యం లేని బడ్జెట్ సంక్షేమాన్ని విస్మరింస్తున్న నాయకులు

**సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్**

నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం.(నేటిశుభోదయ)మార్చి 20.:సిరికొండ మండలంలో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతు కార్మిక సంక్షేమమే తమధ్యేయమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్లో నామ మాత్రపు నిధులు కేటయించి చేతులుదులుపుకున్నది అన్నారు. బీడీ కార్మికులుతో పాటు లక్షల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం కార్మిక సంక్షేమనికి ఎదురు చూస్తుంటే ప్రభుత్వం ఇలా వ్యవహారించడం సరైంది కాదన్నారు. బడ్జెట్ లో 998 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు. రైతే దేశనికి అన్నదాత అని చెప్పి వ్యవసాయ రంగానికి నిధులు మాత్రం పెంచకుండ హరకోర కేటాయించడం సరియైన పద్ధతి కాదన్నారు. కేవలం 23,179 కొట్లు కేటాయించరన్నారు. రైతాంగం తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్న సమయంలో వారికిచ్చే నిధుల్లో పెంచకపోవడం ఏం పద్ధతి అన్నారు. అలాగే వైద్యం పట్ల ప్రభుత్వం బడ్జెట్లో చిన్న చూపే కనిపిస్తుంది అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే వైద్యం పడకేసిందని సరియైన నిధులు కేటాయించకపోతే వైద్యంసేవలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజా ఆరోగ్యంకు 13,679 కోట్లు కేటాయించారు అన్నారు. వ్యవసాయ రంగానికి ఏది ఏమైన కార్మిక రంగానికి, వ్యవసాయ రంగానికి, ప్రజ వైద్యనికి ఆశజనకంగా లేదు అని, ప్రజలు ఆమోదించరు అన్నారు. సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, మండల నాయకులు బి.కిశోర్, ఈ.రమేష్, ఎస్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పేరుతో హాస్టల్ విద్యార్థులపై బలవంతపు నిర్ణయాలా.అధికారుల నిర్లక్ష్యమా..

నేటి శుభోదయ వికారాబాద్ 20మార్చి :ఉగాది పండుగ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని సాకేత్ నగర్‌లో ఉన్న బీసీ బాలికల వసతి గృహం1లో విద్యార్థుల పరిస్థితి గురించి కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, పండుగకు ముందు రోజుల్లో తమ స్వగృహాలకు వెళ్లాలని హాస్టల్ వార్డెన్ స్థాయిలో సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సూచనలు అధికారిక ప్రభుత్వ ఆదేశాల ఆధారంగా ఇచ్చారా, లేక స్థానిక స్థాయిలో తీసుకున్న నిర్ణయాలా అన్నది స్పష్టంగా తెలియకపోవడం గమనార్హం. కొంతమంది విద్యార్థులు తమ కుటుంబ పరిస్థితులు, ప్రయాణ సౌకర్యాల లోపం లేదా ఇతర వ్యక్తిగత కారణాల వల్ల హాస్టల్‌లోనే ఉండాలని భావించినప్పటికీ, వారికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈ పరిస్థితి విద్యార్థులకు అసౌకర్యం కలిగించడమే కాకుండా, వారి భద్రత మరియు చదువులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.ప్రభుత్వం వసతి గృహాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. అలాంటి సందర్భంలో హాస్టల్ నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలు పారదర్శకంగా, స్పష్టమైన మార్గదర్శకాల ప్రకారం ఉండడం అత్యంత అవసరం. ముఖ్యంగా పండుగల సమయంలో విద్యార్థుల అభిప్రాయాలు, అవసరాలు పరిగణనలోకి తీసుకోవడం బాధ్యతాయుతమైన విధానం అవుతుంది.ఈ నేపథ్యంలో, సంబంధిత శాఖల అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడం అవసరం. విద్యార్థులు హాస్టల్‌లో ఉండాలనుకుంటే వారికి అనుమతి కల్పించాలా, లేదా సెలవులపై ఏ విధమైన విధానం పాటించాలి అనే విషయాల్లో స్పష్టత ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సందిగ్ధతలు నివారించవచ్చు.అంతేకాకుండా, విద్యార్థుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని తీసుకునే ప్రతి నిర్ణయం వారి విద్యాభ్యాసానికి, భద్రతకు మరియు మానసిక సౌకర్యానికి అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మరియు ప్రజలు కోరుతున్నారు. అధికారులు సమయానుకూలంగా స్పందించి, సరైన మార్గదర్శకాలు అమలు చేస్తే విద్యార్థుల ప్రయోజనాలు సమర్థవంతంగా రక్షించబడతాయి.

# 46 డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం, నేటి శుభోదయ :::స్థానిక 46 డివిజన్ జూబ్లీపుర, సారధినగర్ లలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అందించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్పొరేటర్ ముస్లిం కుటుంబాలకు సేమియా ప్యాకెట్లు తదితర సామాగ్రి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబిసి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు ఎమ్మే రామకృష్ణ, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్, ఎండి మస్తాన్, మీర్జా అజీజుల్లా బేగ్, తుపాకుల మధు, తుల్మా శ్రీనివాస్, రుద్ర సదానందం, చిన్నం నరసయ్య, సెల్వం జ్ఞానేశ్వర్, మీరా సాహెబ్ , నజీర్, గోనెల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డమీద తాండలో ఉగాది పండగ ఘనంగా నిర్వాహణ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి 20.:సిరికొండ మండలం గడ్డమీద తండా గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం ఉగాది పండుగ ఘనంగ నిర్వహించారు. గ్రామంలో గల హనుమాన్ గుడిలో పంచాంగ పఠనం చదివించి యజ్ఞహోమలు చేసి విచ్చేసిన భక్తులకి అన్నదానం కార్యక్రమం ఏర్పటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో అటపాటలతో ఉగాది పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయక్, కర్బా జి.బాల్ రాజ్ నాయక్, కరోబారి భద్య నాయక్, బి.కాశీరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బి.దేవిసింగ్ నాయక్, ఉపసర్పంచ్ రవి నాయక్, మాంగ్య నాయక్, జి.బాల్ కిషన్ నాయక్, గిరిజన జన సమితి నిజామాబాద్ బట్టు లక్ష్మణ్ నాయక్, గ్రామ పెద్ద మనుషులు యువకులు తదితరులు పాల్గోనడం జరిగింది.

# ముచ్చటగా మూడోసారి పీవీ సింధు




భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ... బ్యాడ్మింటన్ ప్రపంచ సమాఖ్య అథ్లెట్స్ కమిషన్‌లో మూడోసారి చోటు దక్కించుకుంది. 2025 నుంచి 2029 నవంబర్ వరకుగానూ బీడబ్ల్యూఎఫ్ శుక్రవారం సభ్యుల పేర్లను వెల్లడించింది. సింధు 2017 నుంచి కమిషన్‌లో కొనసాగుతోంది. ఇక 2020 బీడబ్ల్యూఎఫ్ సమగ్రత అంబాసిడర్‌గానూ ఉంది. తాజాగా అన్ సె యంగ్ (కొరియా), దోహా హానీ (ఈజిప్ట్), జియా యి ఫ్యాన్ (చైనా), డెబోరా జిల్లే (నెదర్లాండ్స్)తో కలిసి సింధు అథ్లెట్స్ కమిషన్‌కు ఎంపికైంది. ఎలాంటి పోటీ లేకపోవడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే

'బీడబ్ల్యూఎఫ్‌నకు అథ్లెట్లే కీలకం. మేం తీసుకునే ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే పడుతుంది. బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్స్ కమిషన్... ప్రపంచ బ్యాడ్మింటన్ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు దోహదపడుతుంది. కొత్త సభ్యులకు శుభాకాంక్షలు. వీరి చేరికతో కమిషన్ మరింత బలోపేతం అవుతుంది. మనందరం కలిసి బ్యాడ్మింటన్‌ను ప్రపంచంలోని ప్రముఖ క్రీడల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేయాలి. భవిష్యత్తు కార్యచరణ రూపొందించడంలో వారి సహకారాన్ని ఆశిస్తున్నాము' అని బీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు ఖున్‌యింగ్ పటామా లీస్వాద్రకుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెట్స్ కమిషన్ బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్‌కు సంప్రదింపుల సంస్థగా పనిచేస్తుంది. టోర్నమెంట్‌ల నియమ నిబంధనలు, అథ్లెట్ల సంక్షేమం, అంతర్జాతీయ సర్క్యూట్‌లో ఎదురయ్యే సవాళ్లు ఇలా పలు కీలక అంశాలపై కమిషన్ సూచనలు చేయనుంది. ప్రస్తుతం కమిషన్‌లో ఐదుగురు సభ్యులు ఉండగా... కో అప్షన్ మెంబర్‌ను ఎంపిక చేయడం ద్వారా ఆ సంఖ్యను ఆరుకు పెంపొందించుకునే అవకాశం బీడబ్ల్యూఎఫ్‌నకు ఉంది. కొత్తగా ఏర్పడిన కమిషన్... త్వరలో చైర్మన్‌ను ఎన్నిక చేసుకోనుంది.

### భారత జట్టులో శ్రీజ, స్నేహిత్

భువనేశ్వర్: ఆసియా టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్‌షిప్ పోటీలకు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి ఈ నెల 15 వరకు భువనేశ్వర్ వేదికగా జరగనున్న ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ ప్లేయర్లు ఆకుల శ్రీజ, సురావజ్జుల స్నేహిత్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరితో పాటు స్టార్ ప్లేయర్లు మనికా బత్రా, దియా చిటాలే, స్వస్తిక ఘోష్, మానవ్ ఠక్కర్ జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య, ఆసియా టేబుల్ టెన్నిస్ యూనియన్, భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య సంయుక్తంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నాయి. చైనా, జపాన్, కొరియా, చైనీస్ తైపీ, బంగ్లాదేశ్ సహా మొత్తం 22 దేశాలకు చెందిన 500 మందికి పైగా ప్లేయర్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇప్పటికే భారత్‌కు చేరుకున్న పలువురు అంతర్జాతీయ స్టార్‌లు ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్టు 2026లో లండన్ వేదికగా జరగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ టీమ్ చాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించనుంది.

భారత జట్టు: మహిళల విభాగం: ఆకుల శ్రీజ, మనిక బత్రా, దియా చిటాలే, యశస్విని, స్వస్తిక ఘోష్.

పురుషుల విభాగం: మానవ్ ఠక్కర్, మనుశ్ షా, స్నేహిత్, అంకుర్ భట్టాచార్య, పాయస్ జైన్.

# ఉన్నత విద్యలోనూ ఏఐ

## అనుమతిస్తున్న 60% విద్యాసంస్థలు బోధనాంశాల అభివృద్ధికి వినియోగం ఈవై-పార్థనాన్-ఫిక్కీ నివేదికలో వెల్లడి



స్పెషల్ డెస్క్: ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ) తాజాగా విద్యార్థుల చదువుల్లోనూ భాగమైంది. దేశంలోని 60 శాతంపైగా ఉన్నత విద్యాసంస్థలు ఏఐ సాధనాలను ఉపయోగించడానికి విద్యార్థులకు అనుమతిస్తున్నట్లు ఈవై-పార్థనాన్-ఫిక్కీ తాజా నివేదిక వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం లెర్నింగ్ మెటీరి యల్స్‌ను (బోధనాంశాలు) అభివృద్ధి చేయడానికి జనరేటివ్ ఏఐని ఇప్పటికే 53 శాతం విద్యాసంస్థలు ఉపయోగించడం ప్రారంభించాయి. దేశవ్యాప్తంగా 30 ఉన్నత విద్యాసంస్థలపై చేపట్టిన సర్వే ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఇందులో విశ్వవిద్యాలయాలు, కళాశాలలు బోధన, పరిపా లనలో ఏఐను ఎలా స్వీకరిస్తున్నాయో వివరించింది. 40 శాతం ఉన్నత విద్యాసంస్థలు ఏఐ-ఆధారిత ట్యూటరింగ్ సిస్టమ్స్, చాట్‌బాట్స్‌ను ఉపయోగిస్తుండగా 39 శాతం సంస్థలు అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిస్తున్నాయి. అలాగే 38 శాతం కాలేజీలు ఆటోమేటెడ్ గ్రేడింగ్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాయని అధ్యయనం తెలిపింది. అయితే ప్రభుత్వాల విధివిధానాల మార్గనిర్దేశంలో ఏఐ వినియోగం జరగాలని నివేదిక సూచించింది.

### అన్ని విభాగాలలో ఏఐ..

ఉన్నత విద్యారంగంలోని అన్ని రకాల కోర్సుల్లో ఏఐ అక్షరాస్యతను పెంపొందించాలని నివేదిక ప్రతిపాదించింది. విద్యార్థులంతా ఏఐ భావనలు, నీతి, అప్లికేషన్స్‌పై ప్రాథ మిక అవగాహనను అలవర్చుకోవాలని సూచించింది. ఇందులో డిజిటల్ నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, డేటా వినియోగం తదితర అంశాలపై నైతిక అవగాహన కల్పించాలని నివేదిక వివరించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) ప్రోగ్రామ్స్‌లో మెషీన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, రోబోటిక్స్ వంటి అధునా తన కంటెంట్‌ను ప్రధాన పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టడం ముఖ్యమని నివేదిక అభిప్రాయపడింది. భారతీయ గ్రాడ్యుయేట్లను కేవలం ఏఐ వినియోగదారులుగానే కాకుండా ఏఐ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నివేదిక సూచించింది.

### శిక్షణ, మౌలిక వసతులకు..

విద్యార్థుల్లో ఏఐపట్ల ఉత్సాహం అధికంగా ఉన్న ప్పటికీ ఏఐ బోధకులు ఆ స్థాయిలో లేకపోవడం సవాల్‌గా మారిందని నివేదిక పేర్కొంది. అధ్యాపకులను సన్నద్ధం చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం తక్షణ అవసరాలని పేర్కొంది. ఏఐ స్వీకరణను సమర్థంగా తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి విద్యాసంస్థలు అధ్యాపకులకు శిక్షణ, మౌలికవసతుల మెరుగుదల కోసం పెట్టుబడి పెట్టాలని సిఫార్సు చేసింది. ఈ అంశాలు కార్యరూపం దాలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత విజ్ఞానం, ఆవిష్కరణల్లో భారత్ ముందంజలో ఉంటుందని నివేదిక వివరించింది. ఉన్నత విద్యాసంస్థలు ఏఐ%-%ఆధారిత కార్యకలాపాల వైపు ముందుకు సాగుతున్నప్పటికీ ఆవిష్కరణలు, సమగ్రత మధ్య సమతూకం పాటించడం సవాలేనని అధ్యయన నివేదిక అభిప్రాయపడింది.

# ఖర్చు ఎక్కువైనా మంచి వైద్యం అందాల్సిందే..

### నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలు ఉండాల్సిందే

ఆరోగ్య సమస్య తలెత్తితే ఎక్కడ వైద్యం చేయించుకోవాలి అన్నది దాదాపు ప్రతి ఇంటా ఓ సవాలే. సమస్యకు సత్వర పరిష్కారంతో పాటు ఖర్చులు భారం కాకుండా నమ్మకమైన చికిత్స కోసం ఏ హాస్పిటల్‌ని, ఏ వైద్యుడిని సంప్రదించాలో సన్నిహితులు, స్నేహితుల సలహా తీసుకోవడమూ సహజమే. అయితే మన దేశంలో అత్యధికులు ఆరోగ్య సంరక్షణలో మరింత పారదర్శకతను కోరుకుంటున్నారు. ఈ మేరకు ఆరోగ్య సేవలు నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలకు (సర్టిఫైడ్) అనుగుణంగా లభిస్తే ప్రీమియం చెల్లించడానికి సైతం సిద్ధంగా ఉన్నారని ఓ నివేదిక చెబుతోంది.

అధిక నాణ్యతకే ప్రాధాన్యం

ఫిక్కీ, ఈవై-పార్థనాన్ తాజా నివేదిక ప్రకారం.. మన దేశంలో వైద్యానికి సంబంధించిన సరైన సమాచారం మూడింట ఒక వంతు మందికి మాత్రమే సులభంగా లభిస్తోంది. బ్రాండ్ లేదా వైద్యుడికి ఉన్న పేరు ప్రఖ్యాతులపై 60%, నోటి మాటపై 79% మంది ఆధారపడుతున్నారు. 83% మంది రోగులు.. చికిత్స కోసం వెళ్లాల్సిన ఆసుపత్రి, ఎంచుకోవాల్సిన వైద్యుల ఎంపిక విషయంలో మార్గనిర్దేశం చేయడానికి నిష్పాక్షికమైన, అందుబాటులో ఉన్న సమాచారాన్ని కోరుకుంటున్నారు. ఇటువంటి సమాచారం కోరిన వారిలో దాదాపు 90% మంది సర్టిఫైడ్, అధిక-నాణ్యత గల ఆసుపత్రిలో వైద్యం కోసం ఎక్కువ చెల్లించేందుకు సిద్ధమని చెప్పారు.

మహమ్మారి తర్వాత మారిపోయింది..

వైద్య సేవలు ఎక్కడ మెరుగ్గా ఉంటాయో తెలుసుకోవడానికి భారతీయులు.. బంధువులు, సన్నిహితులపై ఆధారపడుతున్నారు. దశాబ్దాలుగా దాదాపు ప్రతి ఇంటా ఈ తంతు సహజంగా జరుగుతోంది. అయితే కోవిడ్%-%19 మహమ్మారి తర్వాత పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయని నివేదిక చెబుతోంది. 'నిజంగా మంచి నాణ్యతతో వైద్యం లభిస్తుందా? ఏ ప్రాతిపదికన చెబుతున్నారు. నేను ఎలా గుర్తించాలి?' అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని నివేదిక పేర్కొంది. సేవల్లో పారదర్శకత కోసమే ఈ డిమాండ్ వస్తోందని తెలిపింది.



వార్షిక వినియోగాన్ని మించి వ్యయం!

అందుబాటు ధరలో వైద్యం అన్నది ఒక ప్రధాన అడ్డంకిగా మిగిలిపోయిందని నివేదిక తెలిపింది. ప్రై వేట్ ఆసుపత్రిలో చేరితే సగటు ఖర్చు రూ.58 వేలు అవుతోంది. ఇది దాదాపు సగం భారతీయ కుటుంబాలు, 70 శాతం గ్రామీణ కుటుంబాల వార్షిక వినియోగ వ్యయాన్ని మించి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. రోగులు తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని ఆందోళన చెందుతుండడంతో ఇది సున్నితమైన అంశంగా పరిణమించింది. కాగా, 10% కంటే తక్కువ ప్రైవేట్ ఆసుపత్రులు, 2%లోపు డయాగ్నోస్టిక్ ల్యాబ్‌లు ఎన్‌ఏబీఎల్ గుర్తింపును కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది.

పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి

వైద్య సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి సమన్వయంతో కూడిన బహుముఖ ప్రయత్నం అవసరమని నివేదిక వెల్లడించింది. మెరుగైన వైద్య సేవలు, వ్యయాలను దృష్టిలో పెట్టుకోవడం, వినియోగదారుల సాధికారతను నొక్కి చెబుతూ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని సూచించింది. మెడికల్ రీయింబర్స్‌మెంట్, కనెక్టెడ్ ఎకోసిస్టమ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. సర్వేలో పాలుపంచుకున్న 90% మంది వైద్యులు నాణ్యత ప్రమాణాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.

ఎవరెవరు పాల్గొన్నారంటే..

సర్వేలో భారత్‌కు చెందిన 40 నగరాల్లోని 250 ఆసుప త్రులు పాలుపంచుకు న్నాయి. వీటి మొత్తం పడకల సామర్థ్యం 75 వేల పైచిలుకు ఉంది. 1,000 మందికిపైగా రోగులు, 100 మందికిపైగా వైద్యులు, 70 మందికి పైగా సీఈవోలు, సీనియర్ వైద్యులు, నిర్వాహకులు, పెట్టుబడిదారుల నుంచి సమాచారం సేకరించి వాటి ఆధారంగా నివేదిక రూపొందించారు.

# రక్షించిన రహీమ్ అలీ

సింగపూర్: ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ) ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు ఆశలు సజీవంగా ఉంచుకుంది. మూడో రౌండ్‌లో భాగంగా గ్రూప్ 'సి'లో పటిష్ట సింగపూర్‌తో మ్యాచ్‌ను భారత్ 'డ్రా' చేసుకుంది. గురువారం సింగపూర్‌తో జరిగిన పోరును భారత్ 1-1 గోల్స్‌తో 'డ్రా'గా ముగించింది. భారత్ తరఫున రహీమ్ అలీ (90వ నిమిషంలో) అద్భుత గోల్ సాధించగా... సింగపూర్ తరఫున ఇఖ్‌సాన్ ఫండీ (45o1వ నిమిషంలో) ఓ గోల్ చేశాడు. కేవలం పది మంది ఆటగాళ్లతోనే ద్వితీయార్ధం మొత్తం పోరాడిన భారత్... ప్రత్యర్థిని నిలువరించడం విశేషం. ఖాలిద్ జమీల్ శిక్షణలోని భారత జట్టు... గొప్ప పోరాట పటిమ కనబర్చింది. మ్యాచ్ ఆరంభం నుంచి సింగపూర్ జట్టు ఆధిపత్యం సాగింది. 60 శాతానికి పైగా బంతిని నియంత్రణలో పెట్టుకున్న ఆ జట్టు... పకడ్బందీ పాసింగ్‌తో భారత డిఫెన్స్‌ను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. సొంతగడ్డపై పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆడిన సింగపూర్... చిన్నచిన్న పాస్‌లతో బంతిని ఏమారుస్తు మన డిఫెండర్లను బోల్తా కొట్టించింది. తొలి అర్ధభాగం ముగియడానికి క్షణాల ముందు ఇఖ్‌సాన్ ఫండీ భారత డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ చక్కటి గోల్ చేయడంతో ఆతిథ్య జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అప్పటికే భారత డిఫెండర్ సందేశ్ జింఘన్‌కు రెఫరీ రెండుసార్లు యెల్లో కార్డు చూపడంతో... 47వ నిమిషంలో అతడు మైదానం వీడాల్సి వచ్చింది. అప్పటికే ప్రత్యర్థికి ఆధిక్యం అప్పగించుకున్న టీమిండియా... ఇక ఆ తర్వాత చివరి వరకు 10 మంది ప్లేయర్లతోనే ఆడింది. మ్యాచ్ మొత్తం 90 నిమిషాల్లో భారత జట్టుకు ఒక్కటంటే ఒక్క అవకాశం కూడా రాలేదు. ఇక సింగపూర్ విజయం ఖాయమైపోయిన దశలో సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగిన రహీమ్ అలీ అద్భుతం చేశాడు. అఖర్లో అవకాశం దక్కించుకున్న రహీమ్ చక్కటి గోల్‌తో భారత జట్టును పోటీలోకి తెచ్చాడు. దీంతో స్కోరు 1-1తో సమం కాగా... ఆ తర్వాత మిగిలిన సమయంలో ఇరు జట్లు ఎంత ప్రయత్నించినా మరో గోల్ సాధించలేకపోవడంతో మ్యాచ్ 'డ్రా'గా ముగిసింది. గ్రూప్ 'సి'లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లాడిన భారత్... హాంకాంగ్ చేతిలో ఓడి... బంగ్లాదేశ్, సింగపూర్‌లతో మ్యాచ్‌లను 'డ్రా' చేసుకొంది. 2 పాయింట్లతో పట్టిక మూడో స్థానంలో ఉంది. సింగపూర్ 5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఒక్కో గ్రూప్‌లో టాప్‌లో నిలిచిన జట్టు మాత్రమే 2027 ఆసియాకప్‌నకు అర్హత సాధించనుంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టు మిగిలిన మూడు జట్లతో ఇంటా బయట మ్యాచ్‌లు ఆడనుంది. ఇరు జట్ల మధ్య 14న గోవా వేదికగా రెండో మ్యాచ్ జరగనుంది.




# మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే.. రోజూ ఈ పండ్లను తినాలి..!



చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### బెర్రీలు, సిట్రస్ ఫలాలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలోనూ విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే నల్లని మచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది.

### బొప్పాయి పండ్లు..

బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఎక్స్‌ఫోలియేటింగ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. బొప్పాయి పండ్లలో ఉండే వటమిన్లు ఎ, సి, ఇ వల్ల మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. నల్లని మచ్చలు తొలగిపోతాయి. బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాల వల్ల చర్మ వాపులు తగ్గిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో పాలిఫినాల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ముఖ సౌందర్యం పెరుగుతుంది.

### అరటి పండ్లు..

అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. ఈ పండ్లలో విటమిన్లు ఎ, బి, ఇ అధికంగా ఉంటాయి. కనుక అరటి పండ్లను తింటే పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. అరటి పండ్లను ఫేస్ ప్యాక్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీంతో ముఖానికి కావల్సిన తేమ, మృదుత్వం లభిస్తాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పుచ్చకాయలు, కీరదోసలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలంటే వీటిని తరచూ తింటుండాలి. అదేవిధంగా ద్రాక్ష పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని సూర్య కిరణాల బారి నుంచి రక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఆయా పండ్లను రోజూ తింటుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు రాకుండా యవ్వనంగా ఉంటారు.

# అల్లాన్ని నేరుగా తినలేరా..? అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.



### సీజనల్ వ్యాధులకు..

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయో యాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లమేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట ఈ పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అల్లం పాలను రోజూ సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### ఇలా తయారు చేయండి..

ఇక అల్లం పాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అందుకు గాను ఒక పాత్రలో పాలను తీసుకుని అందులో తురిమిన అల్లం వేసి 4 నుంచి 5 నిమిషాల పాటు బాగా మరిగించాలి. అనంతరం అందులో నల్ల మిరియాల పొడి, దాల్చిన చెక్క పొడి వేయాలి. తరువాత స్టవ్ ఆర్పి పాత్రను దించుకోవాలి. అనంతరం అందులో బెల్లం పొడి వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే అందులో డ్రై ఫ్రూట్స్ లేదా కుంకుమ పువ్వును కలుపుకోవచ్చు. దీంతో పాలు రుచిగా ఉంటాయి. ఇక అలా తయారైన అల్లం పాలను గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. అయితే అల్లంను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరీ అతిగా మరిగించకూడదు. అవసరం అనుకుంటే యాలకుల పొడి కూడా కలుపుకోవచ్చు. ఇక పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉండేవారు, విరేచనాలు అవుతున్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్న వారు, అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

శనివారం - 21 - మార్చి - 2026

# రాగులతో లడ్డూలను ఇలా తయారు చేసి తినండి.. రోజూ ఒకటి తింటే ఎన్నో లాభాలు..!



ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరగడంతో ఇప్పుడు చాలా మంది చిరు ధాన్యాలను తినడం ప్రారంభించారు. కానీ ఒకప్పుడు మన పూర్వీకులు వీటినే ప్రధాన ఆహారంగా తినేవారు. అందుకనే వారు అన్ని ఏళ్ల పాటు ఆరోగ్యంగా బతికేవారు. వృద్ధాప్యంలోనూ ఎలాంటి వ్యాధులు వచ్చేవి కావు. శారీరకంగా చాలా దృఢంగా, యాక్టివ్‌గా ఉండేవారు. అయితే చిరు ధాన్యాల్లో రాగులు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి అందరికీ అందుబాటులో ఉంటాయి. రాగులతో అనేక రకాల వంటకాలను తయారు చేయవచ్చు. మన దేశంలో ఎంతో పూర్వ కాలం నుంచే రాగులను తింటున్నారు. రాగులతో పిండి తయారు చేసి దాంతో పలు వంటకాలను వండుతుంటారు. ఈ క్రమంలోనే రాగులకు చెందిన వంటకాల్లో రాగి లడ్డూలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. వీటిని రోజుకు ఒకటి తింటే చాలు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఎముకల దృఢత్వానికి..

రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వయస్సు మీద పడిన తరువాత ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా చిన్నారులకు రాగులు ఎంతో మేలు చేస్తాయి. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చు. రాగుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మలబద్దకం సైతం తగ్గుతుంది. కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రాగులను రోజూ ఏదో ఒక రూపంలో తింటే మేలు జరుగుతుంది. రాగులను లడ్డూల రూపంలో రోజూ తినడం చాలా సులభమైన పద్ధతిగా చెప్పవచ్చు.

## రక్తహీనతకు..

రాగులు డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో షుగర్ లెవల్స్ వెంటనే పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు సైతం రాగులను తినవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారు రాగి లడ్డూలను తినాలనుకుంటే వాటిని బెల్లంతో తయారు చేసి తింటే మంచిది. లేదంటే ప్రయోజనాలు లభించవు. ఇక రాగుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. అందువల్ల రాగి లడ్డూలను తింటుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రాగులను ఆహారంలో భాగం చేసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## ఇలా తయారు చేయండి..

రాగి పిండితో ఇతర వంటకాలను చేయడం రోజూ కష్టంతో కూడుకున్న పని. కానీ లడ్డూలను ఒకసారి చేసి పెట్టుకుంటే రోజూ ఒకటి చొప్పున తినవచ్చు. దీంతో రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం పొందవచ్చు. రాగి లడ్డూలను తయారు చేసేందుకు గాను రాగి పిండిని తీసుకుని ముందుగా దాన్ని పెనంపై వేయించాలి. తరువాత అందులో యాలకుల పొడి కలిపి పెట్టుకోవాలి. అనంతరం బెల్లం పాకం పట్టి ముందు సిద్ధం చేసుకున్న రాగి పిండిలో వేసి కలపాలి. అందులోనే కాస్త నెయ్యిని మరిగించి కలపాలి. ఈ పిండిని లడ్డూల్లా తయారు చేసి నిల్వ చేయాలి. ఈ లడ్డూలను రోజుకు ఒకటి చొప్పున తినవచ్చు. అయితే బాదంపప్పు, ఖర్జూరాలు, గుమ్మడికాయ విత్తనాలు వంటి డ్రై ఫ్రూట్స్‌ను కూడా ఈ లడ్డూల్లో కలపవచ్చు. దీంతో మరిన్ని పోషకాలు లభిస్తాయి. ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. ఇలా రాగి లడ్డూలను తయారు చేసి తింటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# బీర సాగు..ఆదాయం బాగు.. ఖర్చు రూ.లక్షన్నర.. రాబడి రూ.4 లక్షలు

### కూరగాయ సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు హనీఫ్



గుమ్మడిదల, డిసెంబర్22: కౌలు రైతుగా పంటలను సాగు చేసుకున్న రైతు ఇప్పుడు భూస్వామి అయ్యాడు. కూరగాయ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంభాపూర్ శివారులోని గ్రీన్ ఎకర్‌లో రైతుహనీఫ్ కూరగాయలను పండిస్తున్నాడు. ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. డిమాండ్ తగ్గట్టు కూరగాయల పంటలను సాగు చేస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. రైతు హనీఫ్ సాగు చేస్తున్న పంటలను రాష్ట్ర, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు, వివిధ రాష్ట్రాల రైతులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అభినందిస్తున్నారు.

## ఖర్చు రూ.లక్షన్నర.. ఆదాయం రూ.4 లక్షలు

మల్చింగ్, పందిరి, డ్రిప్ పద్ధతిలో బీరకాయ పంట సాగు చేస్తున్నాడు. ఎకరా బీర సాగుకు దాదాపు రూ.లక్షన్నర ఖర్చు అవుతాయని, ఇందులో 25 టన్నులు బీర పంట దిడుబడి వస్తుందని రైతు తెలిపాడు. పెట్టుబడి, కూలీల ఖర్చు పోను ఎకరాకు సుమారుగా రూ.4 లక్షలు దిగుబడి సాధిస్తుందని, 12 ఎకరాల్లో రూ.50 లక్షల ఆదాయం సంపాదించవచ్చని వివరించాడు. వరి సాగుకన్నా కూరగాయల సాగుతోనే ఆదాయం ఎక్కువగా వస్తుందని చెబుతున్నాడు. రైతులకు కూరగాయల సాగుతో మంచి లాభాలు వస్తాయని వ్యవసాయాధికారులు, ఉద్యానవశాఖ అధికారులు సూచిస్తున్నారు.

## బీర సాగులో లాభాలు..

గ్రీన్ ఎకర్‌లో వరి పంట సాగుకు ప్రతికూల పరిస్థితుల్లో కూరగాయల పంటలపై రైతు హనీఫ్ దృష్టి సారించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీలను వినియోగించుకుని కూరగాయలను సాగు చేశాడు. ఆధునిక పద్ధతులను పాటించారు. తనకున్న 20 ఎకరాలలో 8 ఎకరాల్లో మామిడితోట, 12 ఎకరాలు బీర పంటను మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు ద్వారా పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పుడు ఈబీరపంట కోతకు వచ్చింది. రెండు, మూడు రోజులకోసారి బీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నారు.

## కూరగాయల పంటలనే నమ్ముకున్న

కూరగాయలను మల్చింగ్, డ్రిప్, పద్ధతిలో సాగు చేస్తున్న. ప్రస్తుతం బీర పంట సాగు చేస్తున్న. మల్చింగ్ ద్వారా కలుపు ఉండదు. డ్రిప్ ద్వారా ప్రతి మొక్కకూ ఎరువు అందిస్తా. చీడ పురుగులకు రసాయన ఎరువులు తక్కువ మొత్తంలో వాడుతాను. అధికంగా సేంద్రియ ఎరువుల వైపే మొగ్గు చూపిస్తా. సీజన్‌ను బట్టి పంట మార్పిడి చేస్తున్న. ఒకసారి టమాట, మరోసారి కాకర, బెండ వంటి కూరగాయల పంటలను సాగు చేస్తాను. డిమాండ్‌ను బట్టి కూరగాయలను సాగు చేస్తూ మంచి లాభాలు సాధించవచ్చు. కూరగాయ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి పెడుతారు.

# కొత్త మొబైల్ యూజర్లలో టాప్ కంపెనీ




కొత్త మొబైల్ యూజర్లకు సంబంధించి ఆగస్టులో రిలయన్స్ జియో జోరు కొనసాగగా, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ దాదాపు ఏడాది తర్వాత భారతి ఎయిర్‌టెల్‌ను అధిగమించింది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ గణాంకాల ప్రకారం మొబైల్ సెగ్మెంట్లో ఆగస్టులో నికరంగా 35.19 లక్షల కొత్త కనెక్షన్లు నమోదయ్యాయి. జియో కస్టమర్లు అత్యధికంగా 19 లక్షల మేర పెరగ్గా బీఎస్ఎన్ఎల్ (13.85 లక్షలు), ఎయిర్‌టెల్ (4.96 లక్షలు) తర్వాత స్థానాల్లో నిల్చాయి. చివరిసారిగా 2024 సెప్టెంబర్‌లో అన్ని ప్రైవేట్ సంస్థలను మించి బీఎస్ఎన్ఎల్ అత్యధికంగా యూజర్లను దక్కించుకుంది. అప్పట్లో కంపెనీ 3జీ సేవలను మాత్రమే అందించేది. అయితే, ప్రైవేట్ టెల్కోలు టారిఫ్‌లను పెంచేయడం బీఎస్ఎన్ఎల్‌కి కలిసొచ్చింది. కంపెనీ ఇటీవలే దేశవ్యాప్తంగా 4జీ సర్వీసులు ప్రారంభించింది. ఇక, తాజాగా జూలైలో 122 కోట్లుగా ఉన్న మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య ఆగస్టులో 122.45 కోట్లకు చేరింది. వొడాఫోన్ ఐడియా అత్యధికంగా 3.08 లక్షల యూజర్లను కోల్పోయింది. బ్రాడ్‌బ్యాండ్ సెగ్మెంట్లో (మొబైల్, ఫిక్స్‌డ్ లైన్ కలిపి) 50 కోట్ల కస్టమర్లతో జియో అగ్రస్థానంలో ఉండగా, తర్వాత స్థానాల్లో 30.9 కోట్ల కనెక్షన్లతో భారతి ఎయిర్‌టెల్, 12.7 కోట్లతో వొడాఫోన్ ఐడియా, 3.43 కోట్ల కనెక్షన్లతో బీఎస్ఎన్ఎల్, 23.5 లక్షల బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లతో ఏట్రియా కన్వర్జెన్స్ ఉన్నాయి.

# లవంగాలను పాలలో వేసి బాగా మరిగించి రోజూ రాత్రి పూట తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



లవంగాలను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. వీటిని ఎక్కువగా మసాలా వంటల్లో వేస్తుంటారు. నాన్ వెజ్ వంటకాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. లవంగాలు ఘాటుగా ఉంటాయి కనుక కూరలు కారంగా ఉండాలని కోరుకునే వారు లవంగాలను ఎక్కువగా వాడుతుంటారు. అయితే లవంగాలను నేరుగా కూడా తింటుంటారు. లవంగాలను నోట్లో వేసుకుని నమిలితే అనేక లాభాలు కలుగుతాయి. కానీ ఘాటుగా ఉంటాయి కనుక కొందరు నేరుగా తినలేకపోతుంటారు. అలాంటి వారు లవంగాలను పాలలో వేసి మరిగించి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో ఎంతోకాలంగా ఈ మిశ్రమాన్ని ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.

## సీజనల్ వ్యాధులకు చెక్..

పాలలో లవంగాలను వేసి మరిగించి తాగితే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం మన శరీరానికి అందుతుంది. ఇది యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల లవంగాలు, పాల మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. లవంగాలు మన శరీరానికి వెచ్చదనాన్ని అందిస్తాయి. అందువల్ల ఈ పాలను తాగితే రాత్రిపూట శరీరం వెచ్చగా ఉంటుంది. చల్లని వాతావరణంలో మేలు జరుగుతుంది. అలాగే గొంతు సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా దగ్గు, గొంతు నొప్పి, గొంతులో గరగర, మంట వంటి సమస్యలు తగ్గుతాయి. బ్రాంకైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తుల వాపులు తగ్గి ఆరోగ్యంగా ఉంటాయి.

## జీర్ణ వ్యవస్థకు..

లవంగాలు, పాల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు ఉన్నవారికి మేలు జరుగుతుంది. లవంగాల పాలను తాగడం వల్ల నిద్రలేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

## లివర్ ఆరోగ్యానికి..

లవంగాల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. లవంగాల పాలను తాగడం వల్ల నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల లివర్ వాపులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటుంది. లివర్ కణాలు రక్షించబడతాయి. లవంగాల పాలను రాత్రి పూట నిద్రకు ముందు తాగితే మేలు జరుగుతుంది. అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత కూడా ఈ పాలను తాగవచ్చు. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పొట్టలో తరచూ అసౌకర్యం ఏర్పడే వారు, అలర్జీలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ ఈ పాలను సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

కుభీర్ : ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు పంటలో పసుపు పంటకు దుంప కుళ్లు, తాటాకు మచ్చ తెగులు ఆశిస్తోందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం. నారాయణ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని జంగం పార్డి (కే) తదితర గ్రామాల్లో పంటలు సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పసుపు పంట ఆకులపై అక్కడక్కడా పెద్ద మచ్చలు ఏర్పడడంతో పాటు ముదురు గోధుమ రంగులోని మచ్చల చుట్టూ పసుపు రంగు వలయం ఏర్పడుతుందన్నారు. రైతులు పసుపు పంటలు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పసుపు పంటలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ తెగుళ్ల నివారణకు మచ్చలు ఉన్న, ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలని పేర్కొన్నారు. లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండజిం లేదా 2.5 గ్రాముల మాంకోజెట్, 0.5 మి.లీ. సబ్బు నీరు లేదా ఒక గ్రామ్ థయోఫానేట్ మిథైల్ కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. ఇనుప ధాతు లోపం భూమిలో చౌడు, సున్నం, భాస్వరం ఎక్కువగా, సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న భూముల్లో ఇనుప ధాతులోపం కనిపిస్తుందన్నారు. దీనివల్ల ఆకులు తెల్లగా మారుతాయి. ఆకు పరిమాణం తగ్గి అంచుల కణజాలం దెబ్బతింటుంది. పంట చేతికొచ్చే సమయంలో దుంపలు, కొమ్ములు చిన్నవిగా తయారై నాణ్యత లోపిస్తుందని తెలిపారు. దీని నివారణకు మడిలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించడంతో పాటు లీటరు నీటిలో 5 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ లేదా 10 గ్రాముల అన్నభేది, ఒక గ్రాము నిమ్మ ఉప్పు కలిపి పైరుపై 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు రైతుల సోయా, పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ఆన్‌లైన్లో నమోదు చేశారు.



# కిడ్నీ వ్యాధులపై నీళ్లు చల్లండి



'కిడ్నీల్లో రాళ్లు'.. ఈ సమస్య వినని వాళ్లుండరు. పెరుగుతున్న వాతావరణ ఉష్ణోగ్రతలతో ఈ సమస్యను ఇంకా ఎక్కువసార్లు వినాల్సి రావొచ్చు. ఒకవేళ అనుభవమూ కావొచ్చు. ఇందులో ఆశ్చర్యపోయేదేమీ లేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రత, మారుతున్న జీవన శైలి కిడ్నీలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. వాతావరణ మార్పులను మానవ మాత్రులు మార్చలేరు కాబట్టి. మనవంతు ప్రయత్నంగా ముందు జాగ్రత్తే మేలంటున్నారు యూరాలజిస్ట్ డాక్టర్. నందకుమార్ మధేకర్. వేడి వాతావరణంలో పనిచేసేవాళ్లు తమను తాము కాపాడుకునేందుకు చల్లని కబురు చెబుతున్నారు. పొడిగా, వేడిగా ఉండే వాతావరణంలో నివసించే వారిలో మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ఇతర ప్రాంతాల వారికంటే ఎక్కువగా ఉంటుంది. వాతావరణ ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే అయిదు నుంచి ఏడు డిగ్రీలు అధికంగా ఉన్నట్లయితే.. ఆ ప్రాంతంలో ఉండేవాళ్లలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే సమస్యలు 30 శాతం పైగా ఎక్కువగా ఉంటాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ ఉష్ణోగ్రత మధ్యస్థంగా (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కన్నా తక్కువ ఉష్ణోగ్రత) ఉండే ప్రదేశం నుంచి వేడి ప్రదేశానికి (35 డిగ్రీ సెంటిగ్రేడ్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత) వలసవెళ్లి జీవించే వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడుతున్నాయి. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి భౌగోళిక పరిస్థితులకు సంబంధం స్పష్టమవుతున్నది. గ్రామీణ, పట్టణాలలో ఆరుబయట, అధిక వేడి వాతావరణంలో చాలామంది పనిచేస్తుంటారు. కొంతమంది వృత్తి, ఉద్యోగ పనుల్లో పడి నీళ్లు తాగడం నిర్లక్ష్యం చేస్తుంటారు. కొన్ని పని ప్రదేశాల్లో నీళ్లు తాగేందుకు సరైన అవకాశం ఉండదు. టాయ్‌లెట్లు అందుబాటులో లేనప్పుడు, దూర ప్రయాణాలు చేస్తున్నప్పుడు మూత్రం రాకుండా ఉండేందుకు మహిళలు నీళ్లు తాగకుండా ఉంటారు. ఇటువంటి వారిలో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది.

## రాళ్ల జాడ చెప్పే నొప్పి

శరీరంలో నీటి పరిమాణం తగ్గడం (డీహైడ్రేషన్) వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. వాతావరణ ఉష్ణోగ్రత పెరిగినప్పుడు శరీరం నుంచి నీరు చెమట రూపంలో బయటికి పోతుంది. తగినన్ని నీళ్లు తాగితే శరీరం కోల్పోయిన నీరు భర్తీ అవుతుంది. దాహాన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో నీరు తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు గురవుతారు. శరీరంలో నీరు తక్కువైతే మూత్రం చిక్కబడి ఆమ్ల (యాసిడ్) రూపానికి మారుతుంది. శరీరధర్మ క్రియల తర్వాత వెలువడిన సోడియం, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫేట్, ఆక్సలేట్స్, యూరిక్ ఆసిడ్ లాంటివి మూత్రపిండాలకు చేరుకుంటాయి. శరీర ద్రవాలు, మూత్రం చిక్కబడటం వల్ల ఇవి కిడ్నీలలో ఉండిపోతాయి. కొంతకాలానికి ఇవి గట్టిపడి స్ఫటికాలుగా మారతాయి. ఇవి క్రమంగా ఒక్కచోటచేరి చిన్న రాళ్లుగా రూపొందుతాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడిన విషయం చాలాకాలం పాటు వ్యక్తి ఎరుకలోకి రాకపోవచ్చు. ఆ రాళ్లు మూత్రపిండాల నుంచి యురేటర్ (మూత్రపిండాలను, మూత్రాశయాన్ని కలిపే నాళం)లోకి జారి మూత్రాన్ని అడ్డుకున్నప్పుడో, ఆ నాళంలో ఇరుక్కొని నొప్పి కలిగినప్పుడో సమస్య ఉందని తెలుస్తుంది. ఇదే సమయంలో వీపులో, పొట్టలో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. తరచూ మూత్రానికి వెళ్లాల్సి రావటం, మూత్రం విసర్జించేప్పుడు నొప్పి తలెత్తడం లాంటి లక్షణాలు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడ్డాయనేందుకు సూచనలుగా చెప్పుకోవచ్చు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం పడుతుంది. కడుపులో తిప్పడం, వాంతులు కూడా అవుతాయి.

యూటీఐ ఇన్‌ఫెక్షన్ గుర్తించటం ఎలా?

మూత్రనాళపు ఇన్ఫెక్షన్‌ని ప్రారంభంలోనే గుర్తిస్తే ఇన్ఫెక్షన్ మూత్రపిండాలకు ప్రమాదకరంగా పరిణమించకుండా చేయవచ్చు. కొన్ని స్పష్టమైన లక్షణాల ఆధారంగా యూటీఐ ఇన్‌ఫెక్షన్‌ని తేలిగ్గా గుర్తించవచ్చు.

మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి

తరచూ మూత్రానికి వెళ్లాలనిపించడం

విసర్జించే మూత్ర పరిమాణంలో స్వల్పంగా తగ్గుదల

పొట్టదిగువ భాగంలో, వీపులో ఒత్తినట్లుగా అనిపించడం, నొప్పి కలగడం

అకారణంగా అలసట

వణుకుతో కూడిన జ్వరం

యూటీఐ ఇన్‌ఫెక్షన్ సోకినట్లు అనుమానం ఉంటే డాక్టరును సంప్రదించాలి. వ్యాధి నిర్ధారణ అయితే.. వెంటనే చికిత్స చేస్తే యూటీఐ ఇన్‌ఫెక్షన్, కిడ్నీల్లో రాళ్ల సమస్య తొందరగా అదుపులోకి వస్తాయి. సత్వర చికిత్సతో కిడ్నీలకు ప్రమాదం తప్పుతుంది.

నిర్ధారణ-చికిత్స

ఈ లక్షణాలు కనిపించనపుడు ఎక్స్ రే, యూరిన్, సి.టి.స్కాన్, అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించి మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నదీ లేనిది నిర్ధారించవచ్చు. రాళు చిన్నవిగా ఉంటే బయటికి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు కలిగే బాధ నివారణకు మందులు ఇస్తారు. మందులతోపాటు సమృద్ధిగా (రోజుకు కనీసం 3-4 లీటర్ల) నీళ్లు తాగాలి. ఆ విధంగా చేయటం వల్ల మూత్రంతో రాళు బయటికి వెళ్లిపోతాయి. 5 మిల్లీమీటర్లు అంతకన్నా చిన్నవిగా ఉన్న రాళ్లు ఈ విధంగా మూత్రంతోపాటు వెళ్లిపోగలుగుతాయి. అంతకంటే పెద్దవిగా ఉండే రాళ్లను చికిత్స ద్వారా తొలగించవచ్చు.

కఠినమైన రాళ్లను ఈజీగా కరిగించండి!

ఆహార అలవాట్లలో కొద్దిపాటి మార్పులు చేసుకోవటం ద్వారా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా జాగ్రత్తపడవచ్చు. మార్పులు ఆ సమస్యను పరిష్కరించటమే కాకుండా మూత్రపిండాలు సహా మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవటంలోనూ తోడ్పడతాయి.

నీరే ఔషధం

వేసవిలో ఇంట్లోనే ఉండేవాళ్లు, కార్యాలయాల్లో ఉండి పనిచేసేవాళ్లు రోజులో 3 నుంచి 4 లీటర్ల నీళ్లు తాగాలి. అదే ఆరుబయట పనిచేసే వాళ్లయితే.. 4 నుంచి 5 లీటర్ల నీళ్లు తాగాలి. గంటల తరబడి మూత్రం రాకుండా ఉందంటే ఆ వ్యక్తి తగినన్ని నీళ్లు తాగట్లేదని అర్థం చేసుకోవాలి. ఏడాదిలో ఏ రుతువులోనైనా శరీరానికి కావాల్సినన్ని మంచినీళ్లు తాగాలి. నీళ్లే మూత్రపిండాలను ఆదుకుంటాయి. తినేప్పుడు, దప్పికైనప్పుడు తాగడంతోపాటు, పడుకునే ముందు మంచినీళ్లు తాగటం అలవాటు చేసుకోవాలి. పడుకునే ముందు మంచినీళ్లు తాగితే రాత్రి శరీరానికి తగినంత నీరు అందుతుంది.

నిమ్మరసం తాగండి

వాతావరణం కాస్త వేడిగా ఉందంటే చాలు.. చాలామంది సోడా, ఐస్ టీ, చాక్‌లెట్ షేక్ లాంటివి తాగుతుంటారు. ఇవి రక్తంలో ఆక్సలేట్ అనే యాసిడ్‌ను పెంచుతాయి. ఈ యాసిడ్ మూత్రపిండాలలో రాళ్లు పెరగటానికి కారణమవుతుంది. వీటికి బదులుగా నిమ్మరసం తాగండి. కాలంతో సంబంధం లేకుండా పెరుగుతున్న ఉష్ణోగ్రతను తట్టుకోవడానికి ఇది సాయపడుతుంది. అలాగే మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటాన్ని నిరోధిస్తుంది.

ప్రొటీన్‌కి పరిమితి

మాంసం, చేపలు, గుడ్ల ద్వారా లభించే ప్రొటీన్ వల్ల క్యాల్షియం, యూరిక్ యాసిడ్‌తో రాళ్లు ఏర్పడుతున్నాయి. మాంసాహారంలో ఉండే 'ప్యూరిన్స్' అనే పదార్థాలు జీర్ణక్రియ వల్ల యూరిక్ యాసిడ్స్‌గా విడిపోతాయి. కాబట్టి పోషకాహారమే అయినా దాని పరిమాణం ఎక్కువైతే శరీరంలో ఏర్పడే యూరిక్ యాసిడ్ పరిమాణం కూడా పెరుగుతుంది. ఈ సమస్య రాకుండా ఉండేందుకు మాంసాహారాన్ని పరిమితంగా తినాలి. ఆహార అలవాట్లలో కచ్చితంగా పరిమితి విధించుకోవాలి.

ఉప్పుతో ముప్పు

సాధారణ ఉప్పులో ఉండే సోడియం లవణం వల్ల మూత్రంలో చేరే క్యాల్షియం పరిమాణం పెరుగుతుంది. మూత్రపిండాల్లో చేరిన కాల్షియం ఘనీభవించి రాళ్లుగా మారుతుంది.

కెఫిన్ తగ్గితే మేలు

ఇక కాఫీ, టీ తరుచూ తీసుకుంటూ ఉండటం ద్వారా శరీరానికి అదనంగా నీరు అందిస్తున్నట్లు చాలా మంది భావిస్తారు. కానీ వీటిలో ఉండే కెఫిన్ వల్ల దేహం నీరు కొల్పోయేస్థితి (డీహైడ్రేషన్)కి చేరుతుంది. అందువల్ల టీ-కాఫీలను తగ్గించాలి. వీలైతే మానేయాలి.

# హీరోయిన్‌తో మాట్లాడకూడదని కండిషన్ పెట్టారు!



విమానం హైజాక్ నేపథ్యంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన నీర్జా (2016) సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే గాక ఉత్తమ హిందీ చలనచిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ సినిమా నిజ జీవిత థ్రిల్లర్ కథ. రామ్ మాధ్వానీ దర్శకత్వం వహించారు. ఈ హిస్టారికల్ డ్రామాలో జిమ్ సర్భ్ హైజాకర్‌గా నటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అతడు చెప్పిన కొన్ని సంగతులు ఆసక్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా సినిమా చిత్రీకరణ సమయంలో చిత్రకథానాయిక సోనమ్ కపూర్ తో మాట్లాడేందుకు తనకు అనుమతి లేదని జిమ్ సర్భ్ చెప్పాడు. సెట్ లో ఒకరికొకరు మాట్లాడుకోవద్దని దర్శకుడు కండీషన్ పెట్టాడు. దానికి కారణం హైజాకింగ్ పరిస్థితిలో సీరియస్‌నెస్ ఎలివేట్ కావాలనేది అతడి ఆలోచన.

విమానం హైజాక్ అయ్యాక హైజాకర్లు మాత్రమే వారిలో వారు మాట్లాడుకోగలరు. విమాన సిబ్బంది మాత్రం వారిలో వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోగలరు. ఇది సీరియస్ షూటింగ్. దర్శకుడు ప్రాక్టికల్ గా ఆలోచించాడని జిమ్ సర్భ్ అన్నారు. దర్శకుడు రామ్ ఇలాంటి కథాంశాన్ని ధైర్యంగా ఎంచుకోవడమే గాక, సినిమా తీసే కళకు అంకితమై పని చేసాడని జిమ్ సర్భ్ ప్రశంసించాడు. ఇలాంటి సీరియస్ సెటప్ ఉన్న వేరే ఏదైనా చేయాలని ఆశిస్తున్నాను అని కూడా చెప్పాడు. దానికి లొంగిపోయి పని చేయాలి. అది ఎక్కడికి తీసుకెళుతుందో తెలీదు...అని నీర్జా అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. అలాగే నిర్జా పోస్టర్ ని కూడా ఎంతో క్రియేటివ్ గా మలిచారని జిమ్ సర్భ్ ప్రశంసించారు. ఈ పోస్టర్ లో సోనమ్ ని పాయింట్ బ్లాంక్ లో గన్ గురి పెట్టి మరో చెయ్యి కనిపిస్తుంది. అది తన చేతిలా అనిపించదని జిమ్ సర్భ్ గుర్తు చేసుకున్నాడు. ఎంత సీరియస్ మేకింగ్.. అతడు ఆ పద్ధతిని అనుసరించాలనుకున్నాడు. రామ్ మనందరినీ పిచ్చివాళ్లను చేయాలనుకున్నాడు అని అన్నాడు. నీర్జ 1986 విమానం హైజాక్ ఆధారంగా రూపొందించబడిన బయోపిక్. పాకిస్తాన్- కరాచీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైజాక్ కి గురైన పాన్ ఆమ్ విమానంలోని ప్రయాణీకులను, సిబ్బందిని కాపాడటానికి తన ప్రాణాలను త్యాగం చేసిన భారతీయ విమాన ప్రయాణీకురాలు నీర్జా భానోత్ ధైర్య సాహసాల కథను తెరపై ఆవిష్కరించారు. నిర్జా భానోత్ 23వ పుట్టినరోజుకు రెండు రోజుల ముందు జరిగిన ఉదంతం ఇది. ఈ చిత్రంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్ర పోషించింది. ఇందులో శేఖర్ రావ్జియాని, షబానా అజ్మీ, యోగేంద్ర టికు, కవి శాస్త్రి తదితరులు నటించారు.

# డిమాండ్ వల్లే అమ్మడికి అవకాశాలు లేవా..?

సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఆ సినిమా సక్సెస్ అవ్వడమే కాదు ఆమెకు కెరీర్ లో ఒక మంచి జోష్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత హిందీలో కూడా మృణాల్ కి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఇక తెలుగులో కూడా సీతారామం సీతామహాలక్ష్మి గా ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఆఫ్టర్ సీతారామం నానితో హాయ్ నాన్న సినిమా చేసి అది కూడా హిట్ సాధించింది మృణాల్. నానితో మృణాల్ చేసిన హాయ్ నాన్న ఎమోషనల్ ఎంటర్టైనర్ గా వచ్చింది. సినిమాలో మ్యూజిక్ కూడా ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. వచ్చీరాగానే రెండు హిట్ సినిమాలు చేసిన మృణాల్ ని తెలుగు ఆడియన్స్ స్టార్ క్రేజ్ ఇచ్చేస్తారు అనుకున్నారు. ఐతే థర్డ్ అటెంప్ట్ గా అమ్మడు విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ సినిమా చేసింది. ఆ సినిమాలో తన పోర్షన్ వరకు మెప్పించినా ఓవరాల్ గా సినిమా వర్క్ అవుట్ అవ్వకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. రెండు హిట్లు పడ్డాక పాపులర్ అయిన మృణాల్ మొదటి ఫ్లాప్ కి షాక్ అయ్యింది. అయితే ఆ తర్వాత ఛాన్స్ లు కూడా రావట్లేదు. మరోపక్క హిందీలో ఇప్పుడు వరుస సినిమాలతో బిజీ అవుతుంది మృణాల్ ఠాకూర్. ఒకేసారి తెలుగు ఆఫర్, హిందీ ఆఫర్ వస్తే హిందీనే పిక్ చేసుకుంటుందట మృణాల్ ఠాకూర్. అంతేకాదు తెలుగులో రెమ్యునరేషన్ ఇంకా ఎక్కువ కావాలని డిమాండ్ చేస్తుందని కూడా చెబుతున్నారు. ఐతే బాలీవుడ్ లో మృణాల్ ఆల్రెడీ క్రేజ్ కొనసాగిస్తుంది కాబట్టి అక్కడ భారీగానే పారితోషికం అందుకుంటుందని తెలుస్తుంది. మరి నిజంగానే మృణాల్ టాలీవుడ్ సినిమాలను రెమ్యునరేషన్ కోసమే కాదంటుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఓ పక్క తన గ్లామర్ తో ఫోటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్ కి పిచ్చెక్కేలా చేస్తున్న మృణాల్ తెర మీద చేసే పాత్రల్లో తన అభినయంతో ఆకట్టుకుంటుంది. మృణాల్ తో కంప్లీట్ గా ఒక రొమాంటిక్ రోల్ చేయిస్తే బెటర్ అని ఆడియన్స్ కోరుతున్నారు. మరి అలాంటి సినిమా ఎవరితో పడుతుంది అన్నది చూడాలి. మృణాల్ ఠాకూర్ మాత్రం తెలుగులో ఎలాంటి అవకాశం వచ్చినా తాను ఎప్పుడూ రెడీ అనేస్తుంది. ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అవి ఏంటన్నది త్వరలో తెలుస్తుంది.





# సూపర్ హిట్ ఫ్రాంచైజీ హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!

బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.






# రాజు గారికి కలిసి వచ్చేలా ఇవానా సక్సెస్ ..!



ఒక సినిమా సక్సెస్ అయితే ఆ సినిమాకు పనిచేసిన వారందరికీ మంచి జోష్ ఇస్తుంది. అంతేకాదు ఆ హిట్ వల్ల నెక్స్ట్ త్వరగా అవకాశాలు వస్తాయి. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలకు ఇంకాస్త బజ్ పెరుగుతుంది. ఐతే లేటెస్ట్ గా ఒక సినిమా హిట్ తో అగ్ర నిర్మాత దిల్ రాజుకి కూడా కలిసి వచ్చేలా ఉంది. ఇంతకీ అసలు ఇక్కడ మ్యాటర్ ఏంటంటే తమిళ్ లో సక్సెస్ అయిన లవ్ టుడే సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశాడు దిల్ రాజు. ఆ సినిమా యూత్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేసింది. తెలుగులో కూడా సినిమా హిట్ అయ్యింది. ప్రదీప్ రంగనాథ్, ఇవానా జంటగా నటించిన లవ్ టుడే తెలుగులో కూడా సక్సెస్ అవ్వడంతో వెంటనే దిల్ రాజు ఇవానాని తన నెక్స్ట్ సినిమా లో తీసుకున్నారు. తన ఇంటి వారసుడు ఆశిష్ హీరోగా తెరకెక్కిస్తున్న సెల్ఫిష్ సినిమాలో ఇవానా హీరోయిన్ గా నటించింది. విశాల్ కాశి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా డిఫరెంట్ కథతో రాబోతుందని తెలుస్తుంది. సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ కూడా భాగం అవుతున్నాడు. ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆశిష్ తో లవ్ మీ అనే సినిమా తీసి దాన్ని ముందు రిలీజ్ చేశారు. ఐతే సెల్ఫిష్ అవుట్ పుట్ పై దిల్ రాజు అంత సాటిస్ఫైడ్ గా లేరని అందుకే సినిమా రిలీజ్ ఆపారని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా ఇవానా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసింది. ఆ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. లవ్ టుడే డబ్బింగ్ సినిమా తో ఇవానా తెలుగు సక్సెస్ అందుకోగా స్ట్రైట్ గా సింగిల్ తో కూడా హిట్ అందుకుంది. సో ఇవానా హిట్ మేనియా కచ్చితంగా సెల్ఫిష్ సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు. అందుకే సెల్ఫిష్ సినిమాపై దిల్ రాజు ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. ఆశిష్ ఈమధ్యనే మరో సినిమా మొదలు పెట్టాడు. దిల్ రాజు, శిరీష్ లు ఎలాగైనా ఆశిష్ ని హీరోగా నిలబెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సెల్ఫిష్ నుంచి రిలీజైన సాంగ్ కూడా బాగానే క్లిక్ అయ్యింది.ఇవానా లక్ సెల్ఫిష్ టీం కు కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో



తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి. మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .